# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము : ఏడవ రోజు)

బుధవారము, 24 ఫిబ్రవరి, 1993.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### <u>సంతాప ప్రతిపాదన</u>

### ఆంధ్రప్రదేశ్ శాసనసభా సభ్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మృతిపట్ల సంతాపము

ముఖ్యమంత్రి (శ్రీ కె. విజయభాస్కరరెడ్డి):- అధ్యక్షా, "శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేస్తున్నారు." చాలా విచారంతో నేను ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. శ్రీనివాసులురెడ్డిగారు శాసనసభ్యుడిగా శాసన సభలో అందరికీ తెలుసు. మంచి పార్లమెంటేరియన్. వారు నెల్లూరు జిల్లాలో జన్మించారు. బుచ్చిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో, నెల్లూరు వి.ఆర్. కళాశాలలో, ఆంధ్రా విశ్వ విద్యాలయంలో, న్యాయ కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. 1962వ సంవత్సరం నుంచీ 1972 వరకూ కోట పంచాయతీ సమితి అధ్యక్షులుగా ఉన్నారు. తరువాత శాసన సభ్యులుగా 1970వ సంవత్సరం నుంచీ ఈనాటి వరకూ ఉండి చనిపోయారు. వారు మంత్రివర్గంలో పనిచేశారు. శాసనసభ్యులుగా అన్ని విషయాలలో పాల్గొని ఎంతో చక్కగా వారి భావాలు వెలిబుచ్చుతూ, అందరికీ ఆదరణీయంగా ఉండేవారు. శ్రీనివాసులురెడ్డిగారు కోట పంచాయతీ సమితి అధ్యక్షులుగా ఉన్నప్పటి నుంచీ కూడా నాకు తెలుసు. వారి అన్నగారు, నేనూ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉండేవారము. ఆనాటి నుంచీ ఈనాటి వరకూ సన్నిహితులుగా ఉండే వారము ఏ పార్టీలో ఉన్నా కూడా. మొదటి నుంచీ రాజకీయాలలో కూడా నాకు సంబంధం గల వ్యక్తి. శాసనసభలో కానీ, బయట కానీ ఆయన ఉపన్యాసాలు అంటే ప్రజలు ఎంత

*An asterisk before the name indicates confirmation by the Member.

శాసనసభ శీతాకాల సమావేశాల్లో కూడా ఆయన హాజరు అయ్యారు· తాను ఒక ప్రత్యేక మైన సమస్య మీద మాట్లాడుతూ అందరి దృష్టిని ఆకర్షించే వారు· ఆయన అకాల మరణానికి గురి అవుతారనుకోలేదు· ఏదయినా ఆయన ఈ శాసనసభలో లేకపోవడం ఒక తీరని లోటు· ఆయన మంచి వక్త, మంచి విషయ పరిజ్ఞానం కలిగిన వ్యక్తి· ఈ శాసన సభ, కాంగ్రెస్ పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయింది· ఒక పార్లమెంటేరియన్‌ను కోల్పోవడం చాలా విచారకరం· వారి మరణానికి మా పార్టీ తరఫున సంతాపాన్ని తెలియ జేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను·

·50 పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి) :– అధ్యక్షా, ఎంతో దక్షత కలిగినటువంటి, ఒక స్ఫూర్తితో నడుచుకునేటటువంటి పార్లమెంటేరియన్‌కు 59 సంవత్సరాలకే వంద సంవత్సరాలు నిండడం ఎంతో బాధాకరమైన విషయం· శ్రీనివాసులురెడ్డిగారు నాలుగు టర్మ్‌గా వారితో పాటు ఉండి, ఈ సభలో వారిని అనుక్షణము ఎక్కడున్నా కూడా బాగా గమనించేవాడిని· తాను ఏవిధంగానయితే శాసనసభ నియమ నిబంధనలను క్షుణ్ణంగా చదివారో, ఆ విధంగా తాను చెప్పవలసిన విషయాన్ని తనదైన శైలిలో ఎంతో చక్కగా చెబుతూ, తాను నవ్వకుండా, ఇతరులను నవ్వించే, తన ఉపన్యాసా లలో విమర్శనాస్త్రాలను ఏవిధంగా గుప్పించే వారో మనకు తెలిసిందే· అదే ఆయన ప్రత్యేకత· అటువంటి వ్యక్తి ఈనాడు మన మధ్య లేకపోవడం అంటే శాసనసభకే తీరని నష్టం అనే, చక్కని పార్లమెంటేరియన్‌ను పోగొట్టుకున్నామనే నేను మనవి చెయ్యక తప్పదు· 10 సంవత్సరాలపాటు పంచాయతీ సమితి అధ్యక్షుడిగా, 21 సంవత్సరాల పాటు శాసనసభ్యుడిగా ఉండి, శాసనసభలో నాకు తెలిసినంత వరకూ ఆయన వేసినన్ని ప్రశ్నలు ఎవరూ కూడా వేసి ఉండరనుకుంటాను· అదొక రికార్డు అని చెప్పక తప్పదు· మంత్రిగా ఉన్నా, లేకపోయినా ప్రతి చిన్న విషయాన్ని వారు కాగితం మీద వ్రాసి, ఏ మంత్రికి వ్రాసినా వారి వద్దకు వెళ్ళి ప్రత్యేకంగా కలిసి, కాగితం ఇచ్చి, ఆ పని గూర్చి చెప్పే వారు· అన్నీ కూడా ప్రజలకు సంబంధించిన సమస్యలే· ఆ శైలి, ప్రతివొక్కరినీ ఆకట్టుకునేటటు వంటి ఆ విధానం ఎప్పుడూ, ఎవరూ కూడా మరచిపోలేరు· అటువంటి పరిస్థితులలో నిజంగా వారి సేవలు ఇంకా రాష్ట్రానికి, దేశానికే కూడా చాలా కాలం అవసరం ఉంది· [illegible] బలీయమైనది· పుట్టిన ప్రతివారూ గిట్టక మానరు· వారు మనకు ఇచ్చిన స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుంటూ, కార్యక్రమాలు చేపట్టాలి· అటువంటి వ్యక్తిని ఎప్పటికీ మరువ లేము· వారు లేని లోటు ఈ శాసనసభకు తీరదు· వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను·

డా· టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట) :– అధ్యక్షా, గౌరవనీయులు శ్రీనివాసులు రెడ్డిగారు మనందరికే కాకుండా పార్లమెంటరీ డెమాక్రసీకే ఒక ఎస్సెట్· వారొక చురుకైన కాలేజీ పిల్లవాడిలాగా ప్రతి రోజూ అసెంబ్లీకి రావడం, హోం వర్క్ చెయ్యడం, అధికార

పార్టీలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కానీ ఎంతో చురుకుగా వ్యవహరించడం జరిగేది. అధికార పక్షంలో ఉన్నా కానీ ప్రతిపక్షంలో ఉన్నట్లుగా వ్యవహరించేవారు. వారి బాణీలో మాట్లాడేవారు. వారు నూతన శాసనసభ్యులకు స్ఫూర్తిగా ఉండేవారు. రూల్స్, ప్రొసీజర్ అనేక విషయాలలో వారి వద్ద నేర్చుకునే అవకాశం అప్పుడప్పుడు మాకు లభించింది. నేను గమనించిన వరకూ మీ మీద కూడా మానసికంగా వత్తిడి చేశారు. గం. 9.30 తరువాత సప్లిమెంటరీలకు మీరు అవకాశం ఇవ్వకపోతే ఇవ్వమన్ని పోడియం వద్ద కూర్చోవడం నాకు గుర్తు. అంటే అంత ప్రాధాన్యత గల అంశాలను వారు లేవనెత్తేవారు. అసెంబ్లీ ప్రొసీజర్కు, గౌరవానికి భంగం కలిగించే విధంగా మాత్రం వారు ప్రవర్తించలేదు. వారొక ఆదర్శప్రాయమైన వ్యక్తిగా ఉండేవారు. సమరసింహారెడ్డిగారు చెప్పినట్లుగా స్వదస్తూరితో వారు వ్రాసేవారు. ఎవరితోనో టైపు చేయించే వారు కాదు. వారు లేని లోటు మనందరికీ పెద్ద లోటని భావిస్తూ భారతీయ జనతా పార్టీ తరఫున వారి కుటుంబానికి తీవ్రమైన సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా నేను బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

న్యాయ, రవాణా శాఖామంత్రి (శ్రీ ఏ. ధర్మారావు):- అధ్యక్షా, కీర్తిశేషులు శ్రీనివాసులురెడ్డిగారు నాకు బాల్యమిత్రులుగా 1954వ సంవత్సరం నుంచీ 1956 వరకు రెండు సంవత్సరాల పాటు ఆంధ్రా యూనివర్సిటీలో కలిసి 'లా' చదివాము. ఉభయులము కలిసి విద్యార్థి కాంగ్రెస్‌లో ఉండేవారం. ఆనాటి నుంచీ వారిలో నాయకత్వ లక్షణాలు ఉండేవి. ఆంధ్రా యూనివర్సిటీ హాస్టల్ మేనేజిమెంట్ కమిటీకి విద్యార్థి కాంగ్రెస్ తరఫున ఆయనను నిలబెట్టాము. ఆయనను పిలిచి, అధ్యక్షుడిగా హాస్టల్ కమిటీ నిర్వహింపచేశారు. అప్పటికే ఉన్న ఉపేంద్రగారి నాయకత్వంలో డెమాక్రటిక్ యూనియన్ ఒక వర్గంగా ఉండి, విద్యార్థి కాంగ్రెస్ మరొక వర్గంగా ఉండేది. అప్పటి నుంచీ పార్టీకి వారు స్ఫూర్తినిచ్చే వారు. ఆ తరువాత యూనివర్సిటీలో జరిగిన 'మాక్' పార్లమెంట్‌కు ఉభయులము మంత్రులుగా, ప్రతిపక్షంలోనూ ఉండేవారము. ఉల్లాసంగా ఆ రోజులలో జీవితంలో మరువరాని సంఘటనలు జరిగాయి. ఆ తరువాత ఆయన న్యాయవాదిగా కాకుండా రాజకీయ జీవితంలో ప్రవేశించారు. 10 సంవత్సరాల పాటు పంచాయతీ సమితి అధ్యక్షునిగా ఉన్నారు. తరువాత 21 సంవత్సరాలు శాసనసభ్యుడిగా ఉండి, రాజకీయాలకే వన్నె తెచ్చారు. బాల్యం నుంచీ ఎంతో శ్రమ చేసేవారు. అహర్నిశలు కష్టపడి పనిచేస్తూ, మిత్రులనూ, కార్యకర్తలనూ ఎంతో ఆప్యాయంగా పలకరించేవారు. అందరికీ స్ఫూర్తినిచ్చే అలవాటు ఉండేది. రాజకీయ జీవితంలో అహర్నిశలు పనిచేసి, ఆ స్ఫూర్తినే అలవాటుగా, నిత్యకృత్యంగా పెట్టుకున్నారు. ఆయన శ్రమజీవి. జీవితంలో సుఖం ఎరుగనివాడు. ప్రజల కోసం, కార్యకర్తలకోసం ఎప్పుడూ శ్రమపడేవారు. పార్లమెంటరీ సిస్టమ్‌లో ఆ ఆర్టును పుణికిపుచ్చుకున్న వ్యక్తి. 21 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఆయన ఎంతో నేర్పుగా, నైపుణ్యంగా వ్యవహరించారు. ఆయన రెండు విషయాలలో రికార్డు సృష్టించారు. 21 సంవత్సరాల పార్లమెంటరీ జీవితంలో మొన్న హాస్పటల్‌లో జాయిన్ అయ్యే వరకూ కూడా అసెంబ్లీకి ఆబ్సెంట్ కాకుండా ఉన్నారు. ప్రతి నిత్యం వర్షం వచ్చినా, పిడుగులు

సోదరుడిగా నేను భావిస్తూ ఆ సోదర భావంతో, ఆ ప్రేమతో, ఆ గౌరవంతో వారి సతీమణికి, బిడ్డలందరికి నా హృదయపూర్వకమైన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారిని పోగొట్టుకోవడం నిజంగా – ఏ పార్టీ అనే విచక్షణ కాదు, ఒక స్ఫూర్తివంతమైన వ్యక్తిని మనం పోగొట్టుకున్నాం. ముఖ్యంగా ఒక తమ్ముడిని పోగొట్టుకున్నాం అనే భావంతో వారి ఆత్మకు భగవంతుడు పూర్తిగా శాంతిని ప్రసాదించాలని నేను కోరుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య – అధ్యక్షా, 'జాతస్య మరణం ధ్రువం', పుట్టిన ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజు మరణించక తప్పదు. కానీ శ్రీ శ్రీనివాసుల్ రెడ్డిగారు అకాల మరణానికి గురి అయ్యారనే ఆవేదన శాసనసభలో వున్న గౌరవసభ్యులు అందరికే గాకుండా రాష్ట్రంలో వారిని ఎరిగిన ప్రజానీకం అంతా కూడా బాధపడుతున్నారు ఆ బాధ చాలా తీవ్రమైన ఆవేదన కలిగిస్తున్నదనే మాటను మనవిచేస్తున్నాను. శాసనసభలో శాసన సభ సమావేశాలు ప్రారంభించిన దగ్గర నుంచీ కూడా వారు లేకుండా శాసనసభ జరగడం కొంత వెలితిగానే కనిపిస్తున్నది. వారు కాలుపెట్టిన దగ్గర నుంచీ శాసనసభా కార్యక్రమాల్లో చాలా చురుకైన పాత్ర నిర్వహిస్తూ వచ్చారు. ఆఖరు క్షణం వరకు కూడా అలాగే వున్నారు. వారిది ఒక ప్రత్యేకమైన తరహా. శాసనసభా కార్యక్రమాల నిర్వహణలో అందె వేసిన చెయ్యి. శాసనసభా నియమ నిబంధనలు కానీ, ప్రొసీజర్ కానీ వారికి కరతలామలకం. వారు వారిదైన ఒక ప్రత్యేక బాణీలో సమస్యలను ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తూ వచ్చారు. చదువుకుని ఉద్యోగాలపైన అపేక్షతో ఉద్యోగాల కోసం ప్రాకులాడకుండా యుక్త వయస్సులోనే ప్రజా సేవా రంగంలో కాలు పెట్టి లోకల్ బాడీస్‌లో మంచి గణనీయమైన సేవ చేశారు. శాసనసభ్యుడిగా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. మంత్రిగా కూడా సమర్థవంతమైన పరిపాలనావంతుడని పేరు తెచ్చుకున్నారు. వారు ఏదయినా ఒక విషయాన్ని చెప్పదలచుకున్నప్పుడు శాసనసభలో కానీ, బయటకానీ చాలా స్పష్టంగా అరమరికలు లేకుండా తనదైన బాణీలో తనకు నచ్చిన విధానంలో మాట్లాడుతూ వుండేవారు. శ్రీనివాసులురెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి సుప్రసిద్ధులు. వారి మరణం పట్ల ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శోకతప్తులైన వారి సతీమణికి నా సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, మిత్రులు శ్రీనివాసులురెడ్డిగారు మన మధ్య లేరు. అందరికీ బాధ కలిగిస్తూ మనందరిని విచారంలో ముంచెత్తి వారు పరమ పదించారు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ రెండు మాటలు చెప్పదలచుకున్నాను. సుదీర్ఘమైన రాజకీయ పాలన, శాసనసభ అనుభవాలు కలిగిన శ్రీనివాసులురెడ్డిగారు మన మధ్య లేకపోవడం బహుశ ఇప్పుడే రోశయ్యగారు చెప్పినట్లు ఆయన లేని శాసనసభ సమావేశం ఈసారి మనం జరుపుకుంటున్నాం. ఆయన ఓపిక వున్నంతవరకు సమావేశాలకు ఈ 20 సంవత్సరాల నుంచీ నిరంతరాయంగా

శాసనసభ్యుడిగా ఎన్నిక అయిన తరువాత తనదైన బాణీలో, విమర్శలు కానీ, ప్రశంసలు కానీ ఒక ప్రత్యేక తరహాలో మన మధ్యలో మెలగడం మనం చూసాం. ఈ రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులు వచ్చాయి. అయినా సరే వారు తాను నమ్మిన దానిని రిలెంట్‌లెస్‌గా పోరాడారు అనే విషయాన్ని మనందరం గుర్తు పెట్టుకోవాలి. నిన్న మా లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరుగుతూ వుండగా వారి మరణ వార్త తెలిసి నేను, మా పార్టీ సభ్యులందరం వెళ్లి పుష్పగుచ్ఛం వుంచి రావడం జర్గింది. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ నా విషాదాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు (తెనాలి):- అధ్యక్షా, మిత్రులు, సహచరులు శ్రీనివాసులురెడ్డిగారు దివంగతులైన సంగతి తెలిసి బాధపడ్డాను. నిన్న వెళ్లి చూసి రావడం జరిగింది. కానీ ఇప్పుడే మిత్రులు చెప్పినట్లు పుట్టిన ప్రతివాడు గతించవలసిందే. కానీ ఇక్కడ చేస్తున్న ఈ ప్రయాణంలో ఆయన పాత్ర ప్రజానీకానికి చేసిన సేవ చాలా గణనీయంగా వున్నదని భావించే వారిలో నేను ఒకడిని అని మనవిచేస్తున్నాను. పార్టీలు ఏవయినా ప్రజలకు సేవ చేయడం లక్ష్యం కనుక ఆ లక్ష్య సాధనలో ఆయన కొంత గణనీయంగా ముందుకు వెళ్లారని భావించే వారిలో నేను ఒకడినని మనవి చేస్తున్నాను. కానీ 60 సంవత్సరాలు ఈ రోజులలో చాలా యుక్త వయస్సు. 96, 100 సంవత్సరాల వరకు రాజకీయ నాయకులు కూడా బ్రతుకుతున్నారు. కానీ ఈయనకు ఇంత త్వరలో ఇలా జరుగుతుందని మేము ఎవ్వరం భావించలేదు. ఆరోగ్యంగా వున్నారన్నారు. ఈ మధ్య కొంచెము దెబ్బతిన్నారన్నారు. ఇంతలోనే ఈ విధంగా జరిగింది. మన కళ్ల ముందు నడుస్తున్నట్లుగా వున్నారు. ఆయన శైలిలో మాట్లాడుతూ వుండేవారు. అది మనకు రాని మాట. నెల్లూరు భాష ఏమిటో కానీ, అది ఇప్పటికీ గుర్తు వస్తూ వుంటుంది. ఏదయినా, ఒక పని చేయమని అంటే ప్రతి ఒక్కటీ కాగితం మీద పెడుతూ వుండేవారు. మాటలతో చెప్పే వారు కారు. కాగితం మీద వ్రాసి పంపుతూ వుండేవారు. అలాంటి ప్రత్యేకమైన వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, ఈ శాసనసభలో సభ్యులు, వివిధ ప్రభుత్వాలలో అనేక మంత్రి పదవులను నిర్వహించిన వారు, మంచి పార్లమెంటేరియన్, తాను చెప్పదలచుకున్న విషయాన్ని ఏరకమైన అవాంతరాలు, అడ్డంకులు వచ్చినప్పటికి కూడా దానిని బండ పగులగొట్టినట్లుగా సూటిగా చెప్పగలిగిన మంచి వక్త శ్రీనివాసులురెడ్డి గారు దివంగతులు అయ్యారని తెలిసి బాధ కలిగింది. వెంటనే ఆయనను చూసి వచ్చాను. ఆయన విద్యార్థి దశ నుంచే నాకు ఆయనతో పరిచయం వున్నది. శాసనసభ్యుడిగా నేను ఎన్నిక అయిన తరువాత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మరల పరిచయం అయ్యారు. అప్పటి నుంచే వారు ఎలా వున్నప్పటికి కూడా ఈ శాసనసభకు హాజరు అయ్యేవారు. గత

మెచ్చుకునేవారో చెప్పవలసిన పని లేదు. కొన్ని సిద్ధాంతాల వల్ల, కొన్ని పరిస్థితులలో ఆయన వేరే వెళ్లిపోయినా, పార్టీలో ఉన్నా, ఎక్కడున్నా కానీ ఆ పార్టీకి అండగా ఉండే మనిషి. గత నెల నుంచే హస్పిటల్‌లో ఉన్నారు. నేను మూడుసార్లు చూశాను. డాక్టర్లు ఆయనకు ఏం కావాలన్నా ఏర్పాటు చేశాము. ఒక మందు కావాలని అంటే నెదర్లాండ్స్‌లో, ఇంగ్లండ్‌లో ప్రయత్నం చేయవలసి వచ్చినా అక్కడి అంబాసిడర్‌తో, హై కమీషనర్‌తో మాట్లాడి, ప్రయత్నం చేశాము. కానీ ఆ మందు దొరకలేదు. అయినా అంతకంటే వారి కుటుంబం కానీ, ఎవరయినా కానీ చేసేదేం లేదు. చిన్న వయస్సులో ఆయన మరణించారు. నిజంగా వ్యక్తిగతంగా నాకు, రాష్ట్రానికి కూడా పెద్ద లోటు ఇది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- అధ్యక్షా, సోదరులు, గౌరవనీయులు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు మా తరంలో మాతో కొంత కాలం సహాధ్యాయాన్ని జరిపిన మంచి విజ్ఞుడు, అనుభవం గలవారు, రాజకీయ స్రష్ట. వారితో నాకు పరిచయం ఉన్నది తెలుగుదేశం పార్టీ వచ్చినప్పటి నుంచే కాదు, అంతకు ముందు నేను సినిమా యాక్టర్‌గా ఉండగా, నా మీద వారికి ఎంతో గౌరవం, అభిమానం ఉండేది. నేను వేసిన పాత్రల వల్లనో, నా మనోగత భావాల వల్లనో కానీ ఆయన నన్ను అభిమానించేవారు. ఎంతో స్ఫూర్తివంతమైన గౌరవం ఉండేది. నాకు ఒక సన్నివేశం ఈ సందర్భంగా గుర్తుకు వస్తోంది. కోటలో వారు ఒక మహాసభను నిర్వహించినప్పుడు, అది రాజకీయ సభే అయినప్పటికీ, దానికి ప్రత్యేకంగా నన్ను, ఆనాటి మహానటి అయిన సోదరీమణి సావిత్రిని ఆహ్వానించారు. అప్పుడు నేను వెడితే వారితో నాకు పరిచయం అయింది. ఏనాటి మాటో ఇది. సుమారు 25 సంవత్సరాల క్రితం జరిగిన సన్నివేశం. ఆనాడు నిజమైన శ్రీనివాసులు రెడ్డిగారిగా నేను వారిని చూశాను. యువకులుగా, స్ఫూర్తివంతుడిగా, సంఘ ప్రయోజన కారిగా ఆదర్శవంతమైన విధానానికి అంకితమైన వ్యక్తిగా, ఆవేశపరుడిగా, మహావక్తగా వారిలో ఉదాత్తమైన మూర్తిని చూడగలిగాను. కాలానుగుణంగా ఎందుకో తెలుగుదేశం పార్టీ రావడం, దానిలోకి వారుకూడా మా సహాధ్యాయుడిగా ప్రవేశించడం జరిగింది. వారి మీద గౌరవమైన అభిమానం, ఆశ కూడా ఉంది. ఈ విధమైన ఆవేశపరులైన వ్యక్తులు రాజకీయాలకు రావాలి, సరైన విధానంలో సంక్షేమ కార్యక్రమాలు పేదలకు జరగాలి. సంఘంలో, సమాజంలో ఉన్నటువంటి ఈ యొక్క హెచ్చు తగ్గులు నివారణ కావాలి అనే ఉద్దేశంతో నేను వారు రావడంతో ఎంతో సంతోషించాను. నా మంత్రివర్గంలో వారికి ద్వితీయ స్థానం కల్పించాను. వారి ఆలోచనలకు, వారి ఊహలకు అనుగుణ్యంగా వారు సమాజానికి సేవలు చేసుకునే విధానం కూడా కల్పించాము. ఈనాడు వారు ఇచ్చిన ఊహలకు కానీ, వారు నడిచిన విధానంలో స్ఫూర్తితో, తెలుగుదనంతో, తెలుగుమూర్తిగా వెలుగొంది, నా అభిప్రాయాలు అమలు చేసిన విధానాలు నేను తలచుకుంటే వారికి నేను రుణపడ్డానని పిస్తుంది. వారి చివరి వరకూ మాతో లేనప్పటికీ ఆ స్ఫూర్తి మాతో ఉంటుంది. ఆనాడు కలిగించిన అనుభూతులు, సేవలు తెలుగుదేశం పార్టీ విధానాలకు ప్రాణం పోసిన విధానాలు శాశ్వతంగా ఎప్పటికీ నిలిచిపోతాయి. ఆరోజు మండలాల విధానంలో అధికార వికేంద్రీకరణ

కావాలనే భావనతో ఎంతో ఉత్సాహంతో, ఆపేక్షతో నేను నా భావాలను చెప్పగానే వాటిని అమలు చేసే వరకూ ఆయన నిద్రపోలేదు అంటే అతిశయోక్తి కాదు. గ్రామీణ క్రాంతి పథకం మొదలైన క్రొత్త వినూత్న పథకాలకు, ప్రయోగాలకు ఎంతో స్ఫూర్తివంతమైన పద్ధతిలో సంక్షేమ కార్యక్రమాలన్నీ కూడా పేద ప్రజలకు అందే విధంగా చెయ్యడానికి వారెంతో సహకరించారు. ఎంతో ఆవేశం నాలో కూర్చారు అని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకుంటున్నాను. ఆ మూర్తిని కానీ, ఆ స్ఫూర్తితో ఉన్న అలనాటి రాజకీయ స్రష్టను నేను మరచిపోను. నా సోదరులు వారు హఠాత్తుగా మరణించారు అనడం పిడుగుపాటుగా నాకు తగిలింది. హాస్పటల్‌లో ఉన్నప్పుడు ఒకసారి వెళ్ళాను. ఆనాడు అపస్మారక స్థితిలో వారు ఉన్నారు. అయినప్పటికీ ఇటువంటి ఘోరం జరుగుతుందని నేను అనుకోలేదు. భవిష్యత్తు ఆశావంతమైన రాజకీయవేత్తగా ఇంకా మంచి పనులు ఆయనతో చేయిస్తుందని అనుకున్నాను. కానీ ఈనాడు ఈ దురదృష్టకరమైన విధానంగా వారు మన నుంచి విడి పోయారు. హఠాత్తుగా మరణించారు. మనకే కాదు ప్రజలందరికీ కూడా తీరని లోటు. పేదల పట్ల, వారి సంక్షేమం అంటే ఎగిరి ముందడుగు వేసే మంచి ఆవేశపరుడైన వ్యక్తి. అందరూ చూశారు. తమరు గ్రహించారు. శాసనసభలో వారు నడుచుకునే విధానం, వారి స్ఫూర్తి, ఏ సమస్య వచ్చినప్పటికీ కూడా అతి పటిష్టవంతంగా, సూటిగా తన భావాలను వ్యక్తం చేసే ప్రక్రియా విధానం ఎప్పటికీ మరచిపోలేము. ఆయన పోవడం ఒక ఆవేశపరు డైన, ప్రజా బంధువయిన ఒక పెద్ద పార్లమెంటేరియన్‌ను పోగొట్టుకున్నామేమోనని నా బాధను వ్యక్తం చేస్తున్నాను. మా సోదరులంతా కూడా ఆయనను చివరి వరకూ గౌరవిస్తూ వచ్చారు. ఆయన విజ్ఞత, స్ఫూర్తి మీద, ఆయన ఆవేశం మీద, దీక్ష మీద ఆయన ప్రజా సేవ మీద తెలుగుదేశం పార్టీ సోదరులు, ఆడపడుచులకు ఎంతో గౌరవం ఉంది. మరి ఈనాడు పోయారంటే ప్రతి ఒక్కరం కూడా ఎంతో దిగులుతోనే ఇక్కడకు వచ్చాం. ఆ 8.4
మూర్తిని చూసినప్పుడల్లా ప్రతి ఒక్కరు నమస్కారం పెట్టే వాళ్ళు. మరి ఏ విధమైన ఉ.
గౌరవ భావం వ్యక్తి మీద వున్నదో, రాజకీయాలు వేరు అయినప్పటికీ కూడా, పార్టీలు వేరు అయినప్పటికీ కూడా వ్యక్తి గౌరవాన్ని ఎప్పుడు పోగొట్టుకోని వ్యక్తి ఆయన. వ్యక్తి గౌరవాన్ని ఎప్పుడు నిలబెట్టే వ్యక్తి ఆయన. ఇలాంటి మహామనిషి. కేవలం రాజకీయవేత్తే కాదు, మానవత్వం కలిగిన మనిషిగా కూడా ఆయన ఎనలేనంత ఎత్తుకు ఎదుగుతాడను కున్నాం కానీ అంత ఎత్తుకు వెళ్ళలేక పోయారనే బాధ నాలో వున్నది. భగవంతుడు గనుక ఆయనకు ఆయుష్షు ఇచ్చినట్లయితే ఎంతో మహత్తరమైన రాజకీయవేత్తగా, పూర్తి విధాతగా కూడా మన రాష్ట్రానికే కాదు, ఈ దేశానికి కూడా ఎంతో ఉపకరించే వారు. వారు లేని కొరత ఈనాడు రాజకీయానికి ఎంతో జరిగిందని నేను బాధపడుతున్నాను అని సవిన యంగా మనవిచేస్తున్నాను. ఏది ఏమయినప్పటికీ పోయిన వారిని తెచ్చుకోలేము. వారి యొక్క ఘనతను, గౌరవాన్ని గుర్తించడం, వారు చూపిన బాటలో, వేసిన అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకు వెళ్ళడం మనకు ఆదర్శం. వారి విధానమే మనకు స్ఫూర్తిని ఇస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈనాడు ఎంతో దుఃఖ సాగరంలో మునిగిపోయిన వారి సతీమణికి, వారి బంధువులకు, వారి బిడ్డలందరికి కూడా నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఒక మహనీయమైన మనిషిగా, నా

పడినా, అనారోగ్యం అయినా లెక్కచెయ్యకుండా, ఎటువంటి పరిస్థితులలోనూ ఆగకుండా, ఎన్ని అవాంతరాలున్నా, పనులున్నా కూడా శాసనసభకు ప్రాధాన్యతనిచ్చి, ప్రతిరోజూ హాజరవుతూ వచ్చేవారు. ఆయనే ఈ మధ్య ఒక సందర్భంలో ఈ విషయం చెప్పారు. ప్రజా సమస్యల మీద హెచ్చు సంఖ్యలో ప్రశ్నలు వేసిన వారు మరొకరు లేరనుకుంటాను. ఆయనదే లార్జెస్టు నెంబర్ అని డెప్యూటీ స్పీకరుగా ఉండగా నేను అనుకునేవాడిని. ప్రతి ప్రశ్నా కూడా అర్థవంతంగా ఉండేది. ప్రయోజనకరంగా ఉండేది. ఉపయోగించేట్లుగా ఉండేది. నియోజకవర్గంలోని ప్రతి సమస్యనూ ప్రశ్నలరూపంగా శాసనసభలో ప్రతిబింబించేట్లుగా ప్రభుత్వ దృష్టికి తేవడం, వాటి పరిష్కారానికి కృషి చెయ్యడం జరిగేది. బెస్టు పార్లమెంటేరియన్. అడ్మినిస్ట్రేటర్‌గా, మంత్రిగా ఉండి మంచి దక్షతతో ఉండేవారు. జిల్లా పరిషత్తులో మంత్రిగా రెవ్యూ చేస్తున్నప్పుడు సునిశితంగా పరిశీలించి, చక్కటి సూచనలు ఇచ్చేవారు. నిర్మాణాత్మక సలహాలిచ్చేవారు. ఇటు పార్లమెంటేరియన్‌గా, అటు పరిపాలనా దక్షుడిగా అహర్నిశలూ ప్రజలకు సేవలు చేస్తూ తన ఆరోగ్యాన్ని కూడా త్యాగం చేసిన వ్యక్తి. జబ్బు పడడానికి ముందు 15 రోజులు తన నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని తిరిగి నిర్విరామంగా శ్రమ చేశారు. దాని ఫలితంగా కావచ్చు, సుస్తీ చేసి, దాని నుంచి తేరుకోలేక కన్ను మూశారు. అటువంటి ప్రజాసేవకుడిని, ఆదర్శ పార్లమెంటేరియన్‌ను కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి, శాసనసభకూ కూడా తీరని నష్టంగా భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా ఏకీభవిస్తూ, శ్రీనివాసులురెడ్డిగారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

00 శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):— అధ్యక్షా, మిత్రులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు అకాల మరణం చెంది మనలందర్నీ దిగ్భ్రాంతిలో, బాధలో ముంచేశారు. వారి రాజకీయ జీవితంలో వారు తీసుకొన్న నిర్ణయాలు ఎంత తీవ్రమైనప్పటికీ, అనేక సందర్భాలలో చాలా వివాదాస్పద వ్యక్తిగా ఉన్నప్పటికీ, అందర్నీ ఆకర్షించే విషయాలు మాట్లాడే వారు. అనుకొన్నది సాధించాలనే పట్టుదల, దీక్ష, గొప్ప పార్లమెంటేరియన్‌గా ఉండటం, అందరితో సౌమ్యంగా వ్యవహరించడం — ఇలాంటి సులక్షణాలు ఎన్నో వారిలో ఉన్నాయి. వారు చనిపోవడం అన్నది మన రాష్ట్ర ప్రజలకు, ఈ రాష్ట్ర శాసనసభకు తీవ్రమైన లోటు కల్గిస్తున్నది. వారి అకాల మరణం పట్ల మా పార్టీ తరఫున సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను.

వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖామంత్రి (శ్రీ కుదుపూడి ప్రభాకర రావు):— సార్, శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు, నేను ధర్మారావుగారు మేమంతా ఆంధ్రా యూనివర్సిటీలో లా కాలేజీలో సహచరులం. ధర్మారావుగారు చెప్పినట్లుగా మిత్రులు శ్రీనివాసులురెడ్డి విద్యార్థి దశ నుండి కూడ అందరి ఆప్యాయతలను పొందగలిగేటటువంటి స్నేహపూర్ణం కల్గిన వ్యక్తిగా వ్యవహరించేవాడు. ఆనాడు ఆంధ్ర యూనివర్సిటీ హాస్టల్ మేనేజ్ మెంట్ కమిటీకి అధ్యక్షుడిగా ఉండటం, నేను ఆ కమిటీలో సభ్యుడుగా ఉండటం జరిగింది.

విద్యార్థి దశలోనే యూనివర్సిటీ స్టూడెంట్స్ కాంగ్రెస్‌లో ఉన్నతమైన పాత్ర నిర్వహించాడు. తదుపరి ఆయన కోట పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా 10 సంవత్సరాలు పనిచేసి, కోట సమితిని ఒక ఉన్నతమైన సమితిగా, ప్రఖ్యాతి సమితిగా తీర్చిదిద్దారు. ఇందాక రామారావు గారు చెప్పారు – ఆయన, శ్రీమతి సావిత్రిగారు అక్కడకు వెళ్లితే, ఒక బ్రహ్మాండమైన సభ నిర్వహించారని. ఆ విధంగా తన నియోజక వర్గాల ప్రాంతాలకు ప్రతి సంవత్సరం పెద్ద వాళ్లను తీసుకొని రావడం, ప్రజలకు పరిచయం చేయడం చేసేవారు. ఆ విధంగా ఒక విధమైన ప్రత్యేక శైలిలో అడ్మినిస్ట్రేటివ్ కెపాసిటీ ఆనాడు ఆయన చూపించడం జరిగింది. అలాగే, 1972లో ఆయన మొదటిసారిగా శాసనసభ్యుడు అయినప్పటి నుండి మేమంతా సహచరులం. ఈనాడు నేను ఒక ఆత్మీయుడిని, శ్రేయోభిలాషిని కోల్పోయాను. శాసన సభ్యుడిగా ఆయన తనదైన ఒక ప్రత్యేకమైన శైలిలో వ్యవహరించేవారు. అట్లాగే ఒక ప్రత్యేకమైన బాణీలో ప్రతిపక్షం, స్వపక్షం అనే తేడా లేకుండా అందరి చేత ఆకర్షింపబడే వ్యక్తి. అధ్యక్షా, ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాల్లో ఒకరోజు ఆయన నాకు ఒక సలహా ఇచ్చాడు – "ప్రభాకరరావుగారు మీరు ఎప్పుడూ అసెంబ్లీకి వచ్చినా, ప్రశ్నోత్తరాల సమయంలో మీ ప్రశ్న ఉన్నట్లయితే you must make a very good exercise before coming to the House నిన్ను ఎంతో మంది క్రాస్ ఎగ్జామ్ చేయడానికి చూస్తారు, you must withstand the onslaughts. ఆయన ఆ విధంగా ఆ సమావేశాల్లో ఆ సలహా ఇవ్వడం, నిన్న ఆయన చనిపోయిన రోజున, నిన్నటి శ్రీనివాసులు రెడ్డిగారి ప్రధాన ప్రశ్నకు నేను సమాధానం చెప్పడం చాలా విచిత్రంగా జరిగింది. అటువంటి ఒక మిత్రుని, ఆత్మీయుని, నా యొక్క శ్రేయోభిలాషిని కోల్పోవడం నా మనస్సులో ఎంతో తాపంగా ఉన్నది. ఈ సందర్భంగా నేను వారి యొక్క కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియచేస్తూ, వారి ఆత్మకు శాశ్వత ప్రశాంతి కల్గించాలని పరమేశ్వరుని కోరుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– అధ్యక్షా, శ్రీనివాసులురెడ్డిగారు చనిపోవడం, ఈ రోజు మన మధ్య వారు లేకపోవడం ఈ మొత్తం శాసనసభనే దు:ఖ సాగరములో ముంచే సింది. శ్రీనివాసులురెడ్డిగారు రాజకీయాలలో ఒక ప్రత్యేక వ్యక్తిగానే కాకుండా, చాలా సమర్థవంతంగా తన బాధ్యతలను, కర్తవ్యాలను నిర్వహించిన వ్యక్తి. అతడు పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా ఉండి, ఆ తరువాత శాసనసభ్యుడిగా ఎన్నికైనప్పటి నుండి తనదైన పద్ధతిలో వ్యవహరించేవాడు. ఎక్కడ ఉన్నా కూడ అతడు అందర్నీ చాల ప్రభావితం చేసి, తన విధి నిర్వహణలో ఎలాంటి లోపం లేకుండా సక్రమంగా నిర్వహించేవారు. అంతే కాకుండా, ఈ సభలో ఇతరులు ఆయనను చూచి ఎన్నో విషయాలు నేర్చుకునే విధంగా ఆదర్శప్రాయమైన వ్యక్తిగా ప్రవర్తించేవారని ఈ సందర్భంలో చెప్పక తప్పదు. ఆయన ఈ సభకు, ప్రజలకు చేసిన సేవ మరువరానిదిగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):– అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారు నెల్లూరు జిల్లా, గూడూరు డివిజన్‌కు సంబంధించిన వ్యక్తి. నేను కూడ అదే డివిజన్‌కు సంబంధించిన వ్యక్తిని. మేమిద్దరం కూడా ఎలక్షన్‌లలో కలిసి తిరగడం జరిగింది. వారు కోట సమితి అధ్యక్షులుగా ఎనలేని సేవచేసి, ప్రశంసలు అందుకొన్నారు. తరువాత 1972వ సం॥లో గూడూరు శాసనసభ్యుడిగా, 1978వ సం॥లో వెంకటగిరి నుండి 1983, 1985 మరియు 1989 సం॥లో కోవూరు శాసనసభ్యుడిగా ఓటమి ఎరుగక వరుసగా గెలవడం జరిగింది. ఇప్పుడే మిత్రులు చెప్పినట్లు, వారు ఆంధ్ర యూనివర్సిటీ హాస్టల్స్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షులుగా పనిచేస్తున్నప్పటి నుండి వారి యొక్క చరిత్ర చూస్తే, ఏ ఎన్నికలలో కూడ ఓటమిని చవిచూడలేదని తెలుస్తుంది. వారు చక్కెర మంత్రిగా, పంచాయితీరాజ్, రెవెన్యూ శాఖ మంత్రులుగా అనేక పదవులు నిర్వహించి విజయం సాధించారు. ఏ శాఖ నిర్వహించినా వారు ఒక ప్రత్యేక ప్రతిభను చూపించేవారు. వారు ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు ఎనలేని సేవ చేశారు. అంతేగాక, కోట సమితిని ఆదర్శ ప్రాయంగా తీర్చిదిద్దడానికి వారు అహర్నిశలు పాటుపడ్డారు. గ్రామీణ ప్రజలన్నా, గ్రామీణ సమస్యలన్నా వారు ఎక్కువ ఆసక్తి చూపేవారు. వారు మంత్రిగా ఉన్నప్పటికీ, లేనప్పటికీ ప్రజా సదస్సులు నిర్వహించేవారు. మా మధ్య విభేదాలున్నప్పటికీ అవి పత్రికల వరకు మాత్రమే పరిమితమై ఒకరికొకరు ఎదురుపడినపుడు గౌరవించుకొని, పలకరించుకొనే వాళ్లం. ఈనాడు మా జిల్లాలో ప్రముఖ రాజకీయ నాయకుణ్ణి కోల్పోయాం. అందువల్ల నేనే కాకుండా మా జిల్లా వాసులు, ప్రత్యేకంగా గూడూరుకు సంబంధించిన ప్రజలు ఈరోజు దు:ఖ సాగరములో మునిగిపోయాం. నేను వారి అంత్య క్రియలకు హాజరవ్వాలనుకొన్నా, కొన్ని కుటుంబ సమస్యల వలన హాజరు కాలేకపోతున్నాను. కాని నా మనస్సు అంతా కోటలోనే ఉంది. అందువల్ల వారికి ఆత్మ శాంతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మనసా, వాచ సంతాపం తెలియచేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

110 శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, నేను, శ్రీనివాసులురెడ్డిగారు 1950 మొదలుకొని 1954 వరకు నెల్లూరులోని వి.ఆర్. కాలేజీలో కలిసి చదువుకొన్నాం. ఆ రోజుల్లోనే శ్రీనివాసులురెడ్డిగారిలో ఒక ప్రత్యేకత కనపడేది. అధ్యక్షా, ఎంతకాలం వున్నాకానీ పుట్టిన తరువాత గిట్టక తప్పదు. అయితే యిటువంటి వ్యక్తుల్లో కొంత ప్రత్యేకత వుంది. ఈయన 1962–72 మధ్యలో కోట సమితిలో అధ్యక్షుడిగా వున్నపుడు కూడ 1972లో గూడూరు నుంచి శాసనసభకు యిండిపెండెంట్‌గా పోటీచేసి గెలిచాడు. ఆ తర్వాత 1978లో వెంకటగిరి నియోజకవర్గంలో శాసనసభ్యత్వానికి ఆయన రావడం జరిగింది. తర్వాత 1983లో తెలుగుదేశ ప్రభుత్వం ఆవిర్భవించినపుడు నెంబర్ 2గా ఆయన తిరిగి కోవూరు నియోజకవర్గం నుంచి ఎన్నిక కావడం జరిగింది. తర్వాత, 1984 నుంచి అదే నియోజకవర్గం నుంచి ఎన్నిక అయ్యారు. 1989లో అక్కడే ఎన్నికయ్యారు. వాస్తవంగా శ్రీ శ్రీనివాసులురెడ్డిని తెలిసినవారెవరైనా ఆయనతో ఆయా పార్టీలకు కొంచెం ప్రఖ్యాతి వచ్చినట్లుగాని, పార్టీల ద్వారా వచ్చే ఖ్యాతికి అతీతుడిగా గుర్తిస్తారు. గూడూరు,

వెంకటగిరి, కోవూరు నియోజకవర్గాల నుంచి ఎన్నికై వాస్తవంగా అనేక వైరుధ్యాలున్నప్పటికీ ఆయా ప్రాంతాల ప్రజల మనిషిగా వెలుగొందాడు. వారి మరణం మనకందరకూ చాలా దు:ఖకరమైన విషయం. నిజం చెప్పాలంటే శ్రీనివాసులురెడ్డిగారు పాలకపక్షంలో కాకుండా ప్రతిపక్షంలోనే ఎక్కువ రాణించాడు. మినిస్టరుగా వున్నప్పుడు కూడ అంత రాణించలేదు కాని ప్రతిపక్షంలోనే బ్రహ్మాండంగా రాణించారు. వారి అకాల మరణం మనలను దు:ఖసాగరంలో ముంచింది. వారి అకాల మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మన:పూర్వకంగా బలపరుస్తున్నాను.

చక్కెర పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ మహమ్మద్ జానీ):– పెద్దలు శ్రీనివాసులు రెడ్డిగారు శాసనసభ్యుడిగా శాసనసభలో వున్నవాళ్ళకే కాకుండా శాసనసభకు రావాలనుకునే వాళ్ళకు కూడ ఆదర్శప్రాయుడిగా నిలబడ్డాడు. ఈ సభలోనే నిన్న బాపిరాజుగారు ఒక సందర్భంగా స్టేట్‌మెంటు యిస్తూ ఒక మాటన్నారు. జ్ఞాపకం వస్తోంది. బతికున్నంత కాలం రాజకీయ నాయకులు ఒకరినొకరు తిట్టుకుంటూ, చనిపోయిన తర్వాత సంతాప తీర్మానాలు చేసి మెచ్చుకుంటూ వుంటారని. నిన్న ఆమాటా, ఈ రోజు ఈ మాటా చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చినందుకు విచారం వెలిబుచ్చుతున్నాను. ఆయనలో రెండు ప్రధానమైన విషయాలు నేను చూశాను. శాసనసభ్యుడిగా తన విధి, శాసనసభ అంటే ఏమిటనేదాని మీద సంపూర్ణమైన పట్టు, ఆ విషయాల మీద సంపాదించిన అనుభవం, దానిమీద ప్రజా సేవాతత్పరత ఆయనలో నేను చూసిన గొప్ప విషయాలు. రెండు విషయాలు జ్ఞాపకం వస్తున్నాయి. నేను ప్రతిపక్షంలో శాసనసభ్యుడిగా వున్నప్పుడు ఆయన రెవెన్యూ మినిస్టరుగా అధికారంలో వున్నాడు. గుంటూరులో ఒక ప్రజా సదస్సుకు వచ్చాడు. దాదాపు వేలాది మంది నుంచి పిటీషన్లు తీసుకున్నారు. ఆయన్ను అడిగాను, యిన్ని పిటీషన్లు తీసుకుని ఈ సమస్యలన్నీ పరిష్కారం చేయగలరా అని. అన్నీ చేయకపోయినా కొన్నయినా ఈ అధికార్లు చేయగలరనే ఆత్మవిశ్వాసంతో మన మీద వున్న బాధ్యతలను తీర్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. ఈ రోజు మనం అనేక పనులు చేస్తూ వుంటాం. ప్రజా సేవా సంకల్పంతో వుచ్చుకోవాలి అన్నారు. 1990లో భారీ తుఫాను కోస్తా ప్రాంతాన్ని ముంచివేసినపుడు గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను, ఆయనా యిద్దరం కలిసి అహోరాత్రులు పనిచేశాం. ఆయన ఆరోగ్యం బాగులేదు కూడ. ఉదయం 7.30కి బయల్దేరి రాత్రి 12.30 దాకా పర్యటించి వచ్చేవారం. తుఫాను ప్రాంతాలలో ఆయన చూపించిన ఓపిక చూస్తే ఆయన జీవితం ప్రజలకు అంకితం చేశారా అనిపిస్తుంది. పోగిడే వాడిని. మేమంటే వయసులో చిన్నవాళ్ళం, మీరీ వయసులో ఎలాగండీ అంటే సేవా భావమే రాజకీయ నాయకులకు చచ్చేటప్పుడు తృప్తినిస్తుందనేవారు. ఇంతకన్న ఆదర్శం యింకోటి వుండదని రాజకీయ నాయకులకు మనవిచేస్తూ, వారి మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబానికి తెలియజూస్తూ, నా నివాళులు వారికి అర్పిస్తూ భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు (ఆలేరు) :- అధ్యక్షా, పెద్దలు గౌరవనీయులు శ్రీనివాసులు రెడ్డిగారు మరణించడం ఈ రాష్ట్ర ప్రజానీకానికి, వ్యక్తిగతంగా నాకు ఎంతో బాధ కలిగించింది. నిన్న ఉదయం యిక్కడకు వచ్చి ఎందుకో శ్రీనివాసులురెడ్డిగారిని చూడాలనే తపన కలిగితే, కె.ఇ. కృష్ణమూర్తిగారు యిక్కడకు వచ్చి మాట్లాడుతున్నప్పుడు నేను శీనన్న దగ్గరకు పోయి వస్తానన్నాను. సాయంత్రం 4 గంటలకు నేనూ వస్తాను యిద్దరం కలిసి పోదాం, మా ఫాదర్ కూడ అక్కడే వున్నారన్నారు. కె.ఇ. కృష్ణమూర్తిగారు మా యింటికి వచ్చాక యిద్దరం కలిసి 4 గంటలకు వెళ్ళాం. మేము మెట్లు ఎక్కుతూంటే శ్రీనివాసులు రెడ్డిగారు చనిపోయారని తెలిసినపుడు నిజంగా చెప్పలేనంత బాధ అనుభవించాను. వ్యక్తిగతంగా రాజకీయాలలో 1983లో నేను ఎన్.టి.ఆర్.గారి దయవల్ల ఎం.ఎల్.ఏ.ను అయినాక వారితో ఎంతో సన్నిహిత సంబంధం నాకు ఏర్పడింది. ఈనాడు వారు మరణించారు. వారు ఏ పార్టీకి చెందినవారయినప్పటికీ, కొన్ని వందల సభలలో మాట్లాడాం. ప్రజా విజ్ఞప్తుల దినంగా సుమారు తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో యిద్దరం పర్యటించాం. పర్యటించిన పరిస్థితులలో వాస్తవంగా వారు చేసిన పనిని చూస్తే, అఫీషియల్ మీటింగుల్లో కాని, ప్రజా సదస్సుల్లో గాని వారు అనుసరించిన పద్ధతి ప్రజలను మెప్పించే తీరు, ప్రజలూ, అధికార్లకు తెలియని ఎన్నో విషయాలను వారి అనుభవంతో చెప్పి వారి వద్ద నుంచి పని తీసుకునే విధానం చూస్తే నిజంగా ఎంతో నేర్చుకోవాల్సి వుంటుందని ఆనాడు నాకు కలిగింది. వారూ, నేనూ కలిసి ఒకేచోట తిని, పడుకుని 20 - 25 రోజులు ఎన్నో సభలలో మాట్లాడిన సందర్భం వుంది. ముఖ్యంగా అనంతపురం జిల్లా వెడుతున్నప్పుడు ఒక సభలో మాదిగ మల్లిగాడు, మాల పులిగాడు అనే పదజాలంతో పట్టా సర్టిఫికేట్లు యిస్తే ఆయన ఎంతో బాధపడి 'నర్సింహులుగారూ, బాధపడకండి, యిటువంటి విధానం ఈనాటి వరకూ వుంది, దీనిని తీసివేయడానికి రెవెన్యూ మినిస్టరుగా నేను ప్రయత్నం చేస్తాను', అని కలెక్టర్లను పిలిచి, మందలించి, 'వాళ్ళకంటే తెలియదు, మీకైనా తెలియదా, యిటువంటి పదజాలం రాయవచ్చా' అని అడిగారు. ఈనాటివరకు కుల వ్యవస్థ ఈ రకంగా వుండటం సమాజానికి మంచిది కాదనే విషయాన్ని ఆయన సభలో అధికార్లకు చెప్పి మార్పించి సర్టిఫికెట్లు ఆ విధంగా వుండటానికి వీలులేదని చక్కటి పద్ధతిలో సర్టిఫికెట్లు యిప్పించారు. పోగా, ఇండిపెండెంటుగా నేను గెలిచినపుడు ఎంతో అభిమానంతో కౌగిలించుకుని, 'నేను కూడా యిండిపెండెంటుగానే గెలిచాను తమ్ముడూ' అంటూ ఎంతో ఆప్యాయంగా మాట్లాడిన ఆ వ్యక్తిని ఈ సభలో చూడలేకపోతున్నాను. వాస్తవంగా ఈ పక్క సీటులోనే వుండేవారు. అటువంటి వ్యక్తి ఈ సభలో లేకపోవడం బాధాకరం. మొత్తం మనమంతా బాధపడుతున్నామంటే వారు చేసిన కృషి ఎంతటిదో అర్థమవుతుంది. వారికి భగవంతుడు ఆత్మశాంతి కలిగించి, వారి కుటుంబానికి తోడుగా వుండాలని కోరుకుంటూ ముఖ్యమంత్రిగారు చేసిన తీర్మానాన్ని బలపరుస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

20 ప్రాథమిక, సెకండరీ విద్యాశాఖా మంత్రి (డా. పి.వి. రంగారావు) :- కన్ను తెరిస్తే జననం. కన్ను మూస్తే మరణం. కనురెప్పల మధ్య వున్నదే కదులుతున్న ప్రపంచం. స్వచ్ఛత, నిర్భీకత, స్వతంత్రత, వీటికి ప్రతీక నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు. ఒక

ఆంధ్ర అశోక్ మెహతా లాగా, తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్నలాంటి ప్రతిపక్ష నాయకుల కోవకు చెందినవారు శ్రీనివాసులురెడ్డిగారు. స్వతంత్ర అభ్యర్థిగా తన పార్లమెంటరీ జీవితాన్ని ప్రారంభించారు. 1972 నవంబరు, 19వ తేదీన ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజులు. అప్పుడు మా తండ్రిగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీమతి ఇందిరాగాంధీగారి పనుపు మేరకు స్టెల్లామేరీ కాలేజీలో, ఇందిరాగాంధీ జన్మదినం, నవంబరు, 19వ తేదీన జరపడానికి వెళ్ళాము. అదేరోజుల్లో, అదే సమయంలో గుంటూరులో తెన్నేటి విశ్వనాథం, కాకాని వెంకటరత్నం, బి.వి. సుబ్బారెడ్డిలాంటివారు ఆంధ్ర ఉద్యమం గురించి బ్రహ్మాండంగా ఉపన్యాసాలు చేస్తున్న సందర్భం. స్వతంత్ర ఎం.ఎల్.ఏ.గా వున్నా, ఆయన ధైర్యంగా ఆ ఉద్యమంలో పాల్గొనినా కూడా నా మీటింగ్‌కు రావడం జరిగింది. ఎంతో ఆవేశకావేశాలతో ఆ రోజుల్లో తెలంగాణా ఉద్యమానికి వ్యతిరేకంగా సమైక్యతావాదానికి నేను బలపరిచాను. అది మన ముఖ్యమంత్రిగారు విజయభాస్కరరెడ్డిగారికి కూడా తెలుసు. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి కూడా మేము వ్యతిరేకులమే. ఆ రోజుల్లో ఎంతో ధైర్యంగా వచ్చి, ఒకవైపు ఉద్యమంలో పాల్గొంటూనే, నా మీటింగ్‌కు వచ్చి మిమ్మలను చూడడానికి వచ్చాను. మీ మాట వినడానికి వచ్చాను అని నాకు ధైర్యం చెప్పి, వందలాది మంది, వేలాది మంది పోలీసులు కాపాడితే తప్ప అప్పుడు గుంటూరు నుండి బయటకు వచ్చే పరిస్థితి లేదు. తెలంగాణా ఉద్యమానికి వ్యతిరేకంగా, ఆంధ్ర ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడడానికి ఎంతో సాహసం కావాలి ఆరోజుల్లో. అప్పుడు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు గుంటూరులో మాకు కనపడి, ధైర్యం చెప్పి, ఏవిధమయిన ప్రమాదం లేకుండా అక్కడినుండి క్షేమంగా మమ్మలను పంపడం జరిగింది. స్వతంత్ర అభ్యర్థిగా వుంటూ, ఉద్యమంలో పాల్గొన్న నాయకుడు, నేను సమైక్యతావాదిని. ఆయన నన్ను కలవడానికి ఆయనకు ఎంత ధైర్యం కావాలి. అటువంటి స్వతంత్రభావాలు కలవారు శ్రీనివాసులురెడ్డిగారు. ఆయనతో పోలిస్తే రాజకీయ జీవితంలో నేను విద్యార్థి దశలోనే వున్నాను. పార్లమెంటరీ జీవితంలో చాలా చిన్నవాడిని. చిన్న చిన్న విషయాల మీద ఉత్తరం రాసేవారు. ఉత్తరం ఎందుకండీ? ఫోన్‌చేస్తే సరిపోతుంది కదా అంటే ఉత్తరం రాయడం సాంప్రదాయం ఆయన ఏమి చేయదలచుకున్నారో ఉత్తరం రాసి దానికి తగిన ఆర్డర్లు జారీచేయమనే వారు. బహుశా రాజకీయ పరిణామం చెందిన పెద్దలకు తెలుసు. కొంత మంది ప్రభుత్వంలో వున్నా కూడా స్వతంత్రంగానే వ్యవహరిస్తారు. స్వతంత్రంగా ఉండడం అనేది వారి అలవాటు. ప్రభుత్వంలో ఉన్నంత మాత్రాన వారు ఒక పరిధిలో ఉండరు. అటువంటి నిర్భీకత ఉన్నవాళ్ళలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు ఒకరు. నిజాయితీపరుడు, రాజకీయంలో నిస్వార్థపరుడు. ఆయన అకాల మరణానికి నా హృదయపూర్వక ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గౌరవనీయులు, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా, పెద్దలు చెప్పినట్లు జననం, మరణం జన్మిస్తే సంతోషిస్తాము. మరణిస్తే బాధ పడతాము. దీనికి కొన్ని పరిధులు ఉన్నాయి. కొందరు మరణిస్తే వారి కుటుంబ సభ్యుల వరకు అది పరిమితం. మరికొందరు మరణిస్తే

గ్రామం అంతా కూడా బాధపడే పరిస్థితి. ఇంకా కొంచరు ప్రముఖులు మరణిస్తే జిల్లా, అలాగే రాష్ట్రం. మరి ఆ పరిధిలో వున్నారు శ్రీనివాసులురెడ్డిగారు. ఆయనకు ఒక ప్రత్యేకత ఉంది. ఒక ఇండిపెండెంట్ సభ్యునిగా, ఒక కాంగ్రెస్ సభ్యునిగా, ఒక తెలుగు దేశం పార్టీ సభ్యునిగా ఆయన పనిచేశారు. ఆయన 1972లో ఎన్నికయిన తరువాత స్వతంత్ర అభ్యర్థిగా ప్రభుత్వాన్ని గడగడ లాడించిన సందర్భంలో, ప్రజలు . శ్రీనివాసులు రెడ్డిగారు ఏమి మాట్లాడారు. ఈవేళ ప్రభుత్వాన్ని ఇరకాటంలో ఏ సందర్భంలో పెట్టారు. ఏ సందర్భంలో ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోయింది అనే అంత ఎత్తుకు ఎదిగిన శ్రీనివాసులురెడ్డిగారు ఇక ఈ సభలో లేరు. ఈ సభలో వున్న 294 మందిలో కూడా ఆయన ఒక ప్రత్యేకస్థానం ఉంచుకున్న వ్యక్తి. అధికార పార్టీని ప్రతిపక్షంవాగు ప్రశ్నలు వేస్తారు. ఈ 294 మందిలో స్టార్డ్, అన్‌స్టార్డ్ చూస్తుంటే, మరి ఈ [illegible] కాదు, ఆ ప్రాంతం కాదు. ఈ రాష్ట్రంలో ఏ సమస్య ఆయన దృష్టికి వచ్చినా ఆయన ఈ శాసన సభలో ప్రశ్న వేసినట్లే లెక్క. అటువంటి మహావ్యక్తిని ఈరోజు ఈ సభ కోల్పోయిందంటే, ఈవేళ విజ్ఞులయిన వారు ఎవ్వరూ బాధపడకుండా ఉండరు. శ్రీనివాసులురెడ్డిగారు లేని లోటు ఈ సభకే కాదు. ఈ రాష్ట్రానికి కూడా వర్తిస్తుంది. ఆయన మరణానికి, నా హృదయపూర్వక సానుభూతిని తెలుపుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, పూజ్యులు, పెద్దలు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి అకాల మరణం నాకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. నేనే కాదు, ఈ రాష్ట్రం కూడా. అతనిలో ఉండే ప్రత్యేకత, విద్యార్థి దశ నుండి నేటి వరకు ఓటమి ఎరుగని మహా నాయకుడు. శాసనసభ అన్నా, ప్రజల సమస్యలన్నా ఆయనకు అపారమయిన గౌరవం ఉండేది. గతంలో నిజాం హాస్పిటల్లో ఉండగా, శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు హాస్పిటల్ నుండి నేరుగా శాసనసభకు వచ్చి, చర్చల్లో పాల్గొని, మరల హాస్పిటల్‌కు వెళ్ళేవారు. డాక్టర్లు వెళ్ళవద్దన్నా సరే. 11వ తేదీ నుండి రాష్ట్ర శాసనసభ జరుగుతున్నప్పుడు, 10వ తేదీ కొంత స్మారకం వచ్చి వాళ్ళ రెండవ అబ్బాయిని పిలిచి నేను రేపు శాసనసభకు వెళ్ళాలి. తగిన ఏర్పాట్లు చేయమని చీటీ మీద రాశారు. శాసనసభ మీద అపారమయిన విశ్వాసం ఆయనకు. ముఖ్యంగా మాలాంటి యువ శాసనసభ్యులకు ఇది తీరనిలోటు. 1983 నుండి ఆయన సహచర్యంతో అనేక విషయాలు తెలుసుకున్నాము. ఏవిధంగా ప్రశ్నలు వేయాలి. ఏవిధంగా వ్యవహరించాలి అనేవి చాలా నేర్చుకున్నాము. అయినా ఆయన వద్ద మేము నేర్చుకున్నది చాలా స్వల్పం అని భావిస్తు న్నాను. ఆయన లేని లోటు ముఖ్యంగా మా యువ శాసనసభ్యులకు తీరనిది. ఆయనది ఒక నియోజకవర్గం కాదు. ఇండిపెండెంట్ శాసనసభ్యునిగా ఒక నియోజకవర్గం తరువాత ఇంకో నియోజకవర్గం. ఒక నియోజకవర్గం కాకుండా వేరే నియోజకవర్గాలలో కూడా పోటీచేసి ఓటమి లేకుండా, ఇంతకు ముందు డెమోక్రాటిక్ ఫ్రంట్ లీడర్‌గా, ఈ శాసనసభను, ప్రభుత్వాన్ని నిలదీసి, అనేక సమస్యల గురించి పోరాటం చేసిన మహా వ్యక్తి మధ్య

లేకపోవడం, మన అందరికీ బాధ కలిగించే విషయం. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు):- అధ్యక్షా, సుమారు మాసం రోజులు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి, అపజయం పొంది నిన్న సాయంత్రం తుది శ్వాస విడిచారు శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు. అందుకు నేను ఎంతో విచారిస్తున్నాను. నిజ జీవితంలో ఏవిధంగా పోరాటాలు సలిపి ఏవిధంగా వారు కార్యక్రమాలు చేపడుతూ వచ్చారో, అదేవిధంగా ఆసుపత్రిలో కూడా మృత్యువుతో నెలరోజులు పోరాడారు. ఆసుపత్రిలో ఎడ్మిట్ కాక ముందు తన నియోజకవర్గమైన కోవూరు ప్రాంతం, గూడూరు డివిజన్ అంతా 10 రోజుల పాటు సుమారు 150 గ్రామాలు కలియ తిరిగి కొన్ని వేల సంఖ్యలో అర్జీలు ప్రజల నుంచి తీసుకుని, అసెంబ్లీ సమావేశాలకు సమాయత్తం అయి, ఆరోగ్యానికి ఎన్ని ఆటంకాలు ఉన్నా, వాటిని అధిగమించి ఎంతో కృషి చేశారు, అదే వారి అనారోగ్యానికి కారణభూతమైంది. ఆవిధంగా ఆసుపత్రిలో న్యూమోనియా వ్యాధితో అడ్మిట్ అయి, క్రమేణా అన్ని వైపుల నుంచి తలొక వ్యాధి ఎఫెక్టు కావడం, తదుపరి వారి మరణానికి దారి తీయడం మీకు అందరకు తెలుసు.

వారు 40 సంవత్సరాలుగా నాకు పరిచయం. మిత్రులు చెప్పినట్లుగా 1953లో వి.ఆర్. కాలేజీలో విద్యార్థిగా నాకంటే రెండు సంవత్సరాలు సీనియర్‌గా ఉన్నారు. విద్యార్థిగా స్టూడెంట్ కాంగ్రెస్‌లో వారు కార్యకర్తగా పనిచేస్తూ వచ్చారు. తరువాత విశాఖపట్నంలో లా కాలేజీలో గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత రాజకీయాలలో చేరి 1960లో కోట సమితికి అధ్యక్షులుగా ఎన్నిక అయినారు. సమితి అధ్యక్షులుగా వారు ఆదర్శప్రాయులుగా ఉంటూ వచ్చినారు. వారి అన్నగారైన చంద్రశేఖరరెడ్డిగారు ఆనాడు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉంటూ వచ్చినారు. ఆరకంగా వారు జిల్లా అంతా తిరిగి తన జిల్లాలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. 1972లో ఆనాడు కాంగ్రెసు పార్టీలో ఉండి, కూడా దానిని వ్యతిరేకించి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిని ఓడించి, ఇండిపెండెంటు శాసనసభ్యునిగా ప్రప్రథమంగా శాసనసభకు ఎన్నికైనారు. 21 సంవత్సరాలుగా శాసనసభ్యులకు ఆదర్శప్రాయులుగా, శాసనసభ్యుడిగా ఎనలేని కృషి చేసినటువంటి వ్యక్తిగా ఉన్నారు.

వారు ఆనాడు ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా తెలుగు గంగ ప్రాజక్టుకు రూపకల్పన చేయడంవల్లనైతేనేమి, దానిని అమలు చేయడంలో అయితేనేమి, ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని రాయలసీమ జిల్లాలకే కాకుండా నెల్లూరు జిల్లాకు కూడా వ్యవసాయానికి నీరు అందించేందుకు ఎంతో కృషి చేశారు. ముఖ్యంగా నెల్లూరు జిల్లా ప్రజలు వారు చేసిన సేవను ఒక ప్రతీకగా భావిస్తున్నారు.

డా. చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గా రిఫరల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని, మన దేశంలోనే ఒక విశిష్టమైన పథకాన్ని ఏర్పాటు చేసి వరల్డ్ బ్యాంకు సహాయానికి వారు పంపించి దానిని సాధించడానికి కూడా ఎంతో కృషి చేసినటువంటి వ్యక్తిగా నేను అభిప్రాయపడుతున్నాను. అదేవిధంగా నెల్లూరు – పెన్నా డెల్టా ఆధునికీకరణ పథకాన్ని ఏర్పాటు చేసి, దాని అభివృద్ధికి కూడా ఎంతో కృషి చేసిన వ్యక్తిగా ఈనాడు మా జిల్లా ప్రజలు అంతా వారిని చెప్పుకుంటున్నారు. ఆవిధంగా అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టి, రాష్ట్రంలో, ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలో ఒక విశిష్టమైన స్థానాన్ని వారు సంపాదించుకున్నారని నేను ప్రత్యేకంగా తెలియజేస్తున్నాను.

ఆవిధంగా వారు మన రాష్ట్రానికి అనేక హోదాలలో వివిధ దశలలో వారు మంత్రి పదవిని అలంకరించి అనేక రకాలుగా కృషి చేసినారు. శాసనసభ్యులుగా కూడా వారు ఎనలేని కృషి చేసినారు. శాసనసభలో అయితేనేమి, బయట అయితేనేమి, ఎంత వరకు కృషి చేయగలరో, ఎంత ప్రగతిని సాధించగలరో, ఎంత ప్రజోపయోగ కార్యక్రమాలలో పాల్గొనగలరో అన్ని రకాలుగా కృషి సలిపినారు. శాసనసభ్యులందరు కూడా వారిని ఆదర్శంగా తీసుకోవాలని నేను అభిప్రాయపడుతున్నాను. ఆవిధంగా ఒక మంచి ప్రజాస్వామ్య పద్ధతి మీద అచంచలమైన విశ్వాసం ఉన్న వ్యక్తిగా, ప్రప్రథమంగా ఒక పోరాటానికి అలవాటు పడిన వ్యక్తిగా ఎన్నో సంఘటనలు జిల్లాలో అయితేనేమి, రాష్ట్రంలో అయితేనేమి, వారి రాజకీయ జీవితంలో మనకు తెలుసు. ఒక పోరాటాన్ని సలిపే విషయంలో, వారి అభిప్రాయాలను నిర్భయంగా ప్రకటించే విషయంలో – కేవలం పోరాటమే కాదు, వారి కుటుంబ సభ్యులతో కూడా అభిప్రాయ భేదాలను స్పష్టంగా వ్యక్తీకరించిన వ్యక్తి. ఒకసారి వారి అన్నగారు చంద్రశేఖరరెడ్డిగారితో విభేదించినప్పుడు వారిని ప్రతిఘటించి నిశితంగా విమర్శించిన వ్యక్తి. అటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వారికి ఏదైనా ఒక విషయంలో విశ్వాసం, నమ్మకం, అభిప్రాయం ఏర్పడిన తరువాత, అవతలి వ్యక్తి ఎంత పెద్దవారైనా సరే, భయమనేది లేకుండా నిర్భయంగా తన అభిప్రాయాలను ప్రకటించడం వారి ప్రత్యేకత అని నేను అభిప్రాయపడుతున్నాను.

మన శాసనసభలో గత 21 సంవత్సరాలుగా ఆయన శాసనసభ్యులుగా ఉన్నారు. ఈ 21 సంవత్సరాలలో ఒక్కరోజు కూడా ఆయన గైరుహాజరు కాకుండా పనిచేసినారు. వారు లేని లోటు ఈ శాసనసభకు ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. వారి మరణం మన రాష్ట్రానికి, ప్రత్యేకించి నెల్లూరు జిల్లాకు తీరని లోటు. ఆనాడు స్వర్గీయ సుబ్బారెడ్డిగారి మరణం నెల్లూరు జిల్లాకు ఎంత నష్టమో, ఈనాడు సుబ్బారెడ్డిగారి తరువాత రెండవ మహావ్యక్తిగా శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి మరణం కూడా అంతే నష్టమని అభిప్రాయపడుతున్నాను. వారి మరణం మా జిల్లాకు ఎంతో నష్టమని నేను అభిప్రాయపడుతూ, వారి మరణానికి నేను సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, పెద్దలు, గౌరవనీయులు శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి అకాల మరణానికి నేను ఎంతో బాధపడుతున్నాను. శ్రీనివాసులు రెడ్డిగారు 1972లో శాసనసభ్యులుగా ఉన్నప్పుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారివి, శ్రీనివాసులురెడ్డిగారివి బ్రహ్మాండమైన ప్రసంగాలు వినాలని విద్యార్థిగా గ్యాలరీలో కూర్చునేవాడిని. తరువాత అంజయ్యగారి క్యాబినెట్‌లో ఉన్నప్పుడు ఆయనతో పరిచయం అయినా కాని, వారితో సన్నిహితత్వం పెంచుకున్నది వారి అన్నగారి క్యాబినెట్‌లో ఇరిగేషన్ మంత్రి అయిన తరువాత అని మనవిచేస్తున్నాను. వారు ఇరిగేషన్ మంత్రిగా దేవర కొండకు వచ్చినప్పుడు అక్కడ ఎస్.ఎల్.బి.సి.కు శంఖుస్థాపనా కార్యక్రమం బాధ్యతలను నాకు అప్పగించినారు. నేను ఆ కార్యక్రమాలను చూస్తున్నప్పుడు వారు ఆ రోజు 5 నిమిషాలు మాట్లాడతారు అని నేను చెప్పినప్పుడు, 5 నిమిషాలలో మొత్తం సబ్జెక్టును, ప్రాజెక్టును గురించి ఎక్కడా ఆగకుండా, ఏవిధంగా చెప్పాలో ఆ విధంగా చెప్పారు. మొట్ట మొదటిసారిగా వారి స్పీచ్ పట్ల ఆకర్షితుడిని అయినాను.

తరువాత నేను ఎం.పి.గా గెలిచినపుడు రామకృష్ణ స్టూడియోలో క్రొత్త ఎం.పి.లు ఏవిధంగా మెలగాలి అనే కార్యక్రమంలో వారు ఇచ్చిన విలువైన సూచనలు నాకు ఇప్పటికీ గుర్తున్నది. నేను ఇక్కడకు ఎం.ఎల్.ఏ.గా వచ్చిన తరువాత నాతో వారు "తమ్ముడూ, నువ్వు ఇక్కడకు రావడం నాకు బాధగా ఉంది. నువ్వు పార్లమెంటులో ఉండాల్సింది, ఇక్కడైనా మీ విలువలను కాపాడుకుంటూ, సరియైన పార్లమెంటేరియన్‌గా ఉండమని". వారు ఇచ్చిన ఎన్నో విలువైన సూచనలను ఎప్పటికీ మరచిపోలేనని మనవిచేస్తున్నాను. ఒక విధంగా చూస్తే, అసెంబ్లీ చరిత్రలో ఇంత బ్రహ్మాండమైన వ్యక్తి, సమయస్ఫూర్తి గల వ్యక్తి, సందర్భోచితంగా మాట్లాడే వ్యక్తి బహుశ చాలా అరుదుగా ఉంటారేమోనని నాకున్న ఈ కొద్దిపాటి అనుభవంలో నాకు అనిపిస్తోంది. శ్రీనివాసులురెడ్డిగారు ఈ రోజు శాసన సభలో లేకపోవడం ఎవరూ తీర్చలేని లోటు. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియ జేస్తూ, వారి ఆత్మకు శాంతిని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ నేను ముగిస్తున్నాను.

శ్రీ కె. యానాదిరెడ్డి (కావలి):- అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్రానికి, మన 9.4
అసెంబ్లీకి చాలా చెడ్డదినంగా భావించాలి. గౌరవనీయులు శ్రీనివాసులురెడ్డిగారు స్వర్గ ఉ.
స్థులు కావడం, ఈ రోజు మనము అంతా ఇక్కడ చేరడం చాలా విషాధ పరిస్థితిలో అసెంబ్లీ మొత్తము అంటే అన్ని పార్టీలవారు కూడా శ్రీనివాసులురెడ్డి గొప్పతనము గురించి, వారు సభ్యులుగా ప్రదర్శించిన వైఖరి గురించి అందరూ చెప్పడం జరిగింది. నాకూ తెలుసు, నేను నెల్లూరు జిల్లాలో వారు సమితి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు సమితి సంబంధాలూ, ఎమ్.ఎల్.ఏ.గా ఉన్నప్పుడు ఎం.ఎల్.ఏ. సంబంధాలను కొన్ని విషయాలు చెప్పాలి. అందువల్ల నేను చెప్పదలచుకొన్నాను, అవకాశం ఇచ్చారు, చెబుతున్నాను. వారు 1972లో సెపరేట్ ఆంధ్ర మూవ్‌మెంట్‌లో ఉన్నప్పుడు మేము అంతా సమైక్యతావాదులుగా

ఉన్నాము. నేను సమితి ప్రెసిడెంట్. ఆ రోజులలో ప్రతి ఆదివారము సాయంత్రం 6 గం॥లు తరువాత రేడియో దగ్గర కూర్చుని వారు ఏమి మాట్లాడతారో అని వినేవారు అప్పుడే ప్రజలలో అంత చైతన్యాన్ని తీసుకువచ్చారు. కాని ఎప్పుడూ వారికి పోరాటం అలవాటు. ఆ ఆ పోరాట పక్షే ఆయనను రాజకీయాలలోకి తీసుకువచ్చింది. ఒక దశలో 1973లో వారూ, నేనూ ఒకటే పార్టీలో కాంగ్రెస్ పార్టీలో ఎం.ఎల్.ఏ.లుగా ఉన్నప్పుడు కాని 1982లో నన్ను ఉద్దేశించి యానాదిరెడ్డి నీకు మంచి సలహా చెబుతున్నాను అని కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం లేదు. మనము తెలుగుదేశం పార్టీలో చేరుదాము అని అన్నారు. ఇంకో కారణం చెప్పారు. నాకు ఈ పార్టీలో ఇంటి జనార్ధనరెడ్డి ప్రతికూ ఉండగా నాకు మంత్రిపదవి రాదు. కాబట్టి నేను ఆ పార్టీకి వెళతాను, నువ్వు కూడా వస్తే బాగుంటుంది మన పరిస్థితి అక్కడ అని అన్నారు. అప్పుడు నేను వారికి ఒక్కటే చెప్పాను మీ మీద నాకు ప్రేమ ఉంది. మీరు మంత్రిగా చేస్తూ, ఇప్పుడు మంత్రిగారు కాలేదని బాధ ఉంది. మీరు వెళ్లండి మనం స్నేహితులుగా ఉంటాము. మీరు ఆ పార్టీకి వెళ్లండి. ఆ ఉద్దేశాన్ని ఆపలేము కానీ నేను రాను అని చెప్పాను. ఆయన ఆ పార్టీలో చేరి రామారావుగారి దగ్గర నుంచి న్యాయం సంపాదించారు. అంటే అంతకు ముందు మంత్రిగా ఉన్నారు, కానీ అప్పుడు అంత సేవ చేయలేదు. కానీ మంత్రిగా ఆంధ్ర రాష్ట్రానికీ, ముఖ్యంగా నెల్లూరు జిల్లాకి రామారావుగారి మంత్రివర్గంలో ఉండి చాలా సేవ చేశారు. రాష్ట్రానికి సేవచేసే అవకాశం రామారావు కల్పించారు. అభివృద్ధి సమీక్షా మండలి మీటింగ్ జరిపితే ప్రతీ సబ్జెక్టు క్షుణ్ణంగా అధ్యయనం చేసేవారు. మీటింగ్ జరిగిందంటే అధికారులు ఏదయినా సమాధానం చెబుతుంటే ప్రజా ప్రతినిధులు చెప్పాల్సిన పని లేదు. వారే ప్రశ్న వేసి ఇది తప్పని చెప్పి సక్రమంగా, జాగ్రత్తగా చేసుకోవాలని చెప్పేవారు. అసెంబ్లీలో వారు బాగా రాణించారు. దురదృష్టం ఏమంటే పార్లమెంట్‌కి వెళ్లి ఉంటే బాగా ఉండేది కానీ, ఆ పరిస్థితి కలగలేదు. కలగకుండానే అకాల మరణం చెందారు. మా జిల్లాలో బెజవాడ రామచంద్రారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి ఆ రోజులలో కొన్ని మంచి పనులు చేశారు. తరువాత ఏ.సి. సుబ్బారెడ్డి గారు మా జిల్లాలో, మన రాష్ట్రంలో అటువంటి వ్యక్తి అంత పెద్ద వ్యక్తి అని నేను చెప్పడం కాదు కానీ ప్రజా సమస్యలు తీర్చి జిల్లాలో ఈనాడు ఆయన ఎంత పేరు సంపాదించుకున్నారంటే, ఈనాడు ఆ జిల్లాలో పరిస్థితి ఎలా ఉందో నేను పోలేక చూస్తున్నాను కానీ అక్కడ నలుమూలల నుంచీ జనాభా వచ్చి బాధపడుతూ ఉండి ఉంటారు. అలా మంచి పేరు తెచ్చుకొని, మంచి పనులు చేశారు అని నిగర్వంగా చెప్పవచ్చు. ఆయన ప్రజా విజ్ఞప్తుల దినము అని పెట్టి వారు జిల్లా అంతా తిరిగి వారే స్వదస్తూరీతో ప్రధానమంత్రికి ముఖ్యమంత్రికి, చీఫ్ సెక్రటరీకి వ్రాసేవారు, మంత్రిగా ఉన్నా, ఎం.ఎల్.ఏ.గా అయినా ఆ రకంగా స్వదస్తూరీతోనే వ్రాసి ప్రతీ వ్యక్తినీ ఆప్యాయతతో అభిమానంగా పలకరించే వ్యక్తి, పైకి మాత్రం ఎంతో ప్రేమతో ఉండేట్లు కనబడేవారు. నాకు జబ్బుగా ఉంటే, అంటే ఆయన జబ్బు మనిషి. నాకన్నా ఆయనకు కిడ్నీ, లివర్ దెబ్బతిన్నాయి. నాకు హార్టు దెబ్బతిన్నది. నేను కనబడితే అన్నా ఆరోగ్యం జాగ్రత్త, నువ్వు ఆరోగ్యంగా ఉంటే నాకు అండగా ఉంటావు అనేవారు. నేను ఎవరికీ అండగా ఉండేవాణ్ని కాదు, కానీ ఆరోగ్యం మాత్రం చూసుకుంటాను అని చెప్పేవాడిని. ఆయన కన్నా ముందు నేను పోతాను అనుకుంటే

దురదృష్టవశాత్తు ఆయనే ముందు పోయారు. అది చాలా విశాదకరమయిన పరిస్థితి. ఆస్పత్రిలో వారు ఉంటే మన ముఖ్యమంత్రిగారు ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇతర దేశాల నుంచి మందులు తెప్పించడానికి ప్రయత్నం చేశారు. ఎంత ప్రయత్నం చేసినా మానవుడు అంటే మన పండితులు రంగారావు చెప్పినట్లు పుట్టడం, చనిపోవడం రెండూ తప్పదు అన్నారు. కొంతమంది తెలియక ఆవేశపూర్వకమయిన ఉపన్యాసాలు చేస్తూ అది మరచిపోయి అంటే పుట్టడం, చనిపోవడం తప్పదు అని తెలుసుకుని మనమయినా ఇక ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లి అభివృద్ధి చేయాలని, శ్రీనివాసులురెడ్డిలాగా ఆదర్శవంతంగా ఉండాలని అందరినీ కోరుతున్నాను. ఆయనకు ఆత్మశాంతి కలగాలని, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ, గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- నిన్న రోజు ముఖ్యంగా మా నెల్లూరుకు, ఆంధ్ర రాష్ట్రానికి దుర్దినము. ప్రపంచ రాజకీయవేత్త, రాజకీయ జీవితమంతా పోరాటంతోనే గడిపిన మహామనిషి శ్రీనివాసులురెడ్డిగారు. వారు సమితి అధ్యక్షులుగా ఉన్న కాలంలో వారి పరిపాలనా దక్షత, వారి కార్యదీక్ష, వారు ప్రజలకు సన్నిహితమై ఆనాటి నుండి ఈనాటికీ నిరాటంకంగా వారు ప్రజల మనిషిగా మారారు. మా జిల్లాలో ఎందరో మహా నాయకులు ఉన్నారు. అందులో ప్రజల మనిషిగా ముద్రపడిన వారు ఏ.సి. సుబ్బారెడ్డి. ఆయన తరువాత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి. ప్రజల మనిషిగా నిత్యం సంబంధాలు పెట్టు కుంటూ, యానాదిరెడ్డిగారు ఇందాక అన్నట్లు ఉత్తరాలు పై అధికారులకు వ్రాయడమే కాకుండా ఆయన కాన్‌స్టిట్యూయన్సీలో వోటర్లకు కూడా సంబంధించిన జవాబులు వ్రాస్తూ ఒక విశిష్టమయిన వ్యక్తిగా ఉన్నారాయన. ఈ శాసనసభ సమావేశము తప్పితే ఎప్పుడూ కూడా హాజరుకాని రోజులు లేవు, అటువంటి రికార్డ్ స్థాపించిన వ్యక్తి ఆయన. మరి 9-1
ముఖ్యంగా 1989లో నేను శాసనసభకు ఎన్నికైనప్పుడు ఆయన నన్ను పిలిచి అన్నా ఉ.
నమస్కారం అనేవాడు. ఆయనలో గొప్పతనము చిన్న, పెద్ద అనేది కాదు. అన్నా నెల్లూరుకు వస్తాను, ప్రజా ఉద్యమ దినం చేపడతాను, మీరు తప్పకుండా రావాలి అని చెప్పారు. కలెక్టర్ ఆఫీసు వద్ద ఉదయం 9.30 ని.లకు కూర్చుంటే సాయంత్రం 6.00 గంటల వరకూ మధ్యాహ్న భోజన విరామం లేకుండా సుమారుగా 15 వేల అర్జీలు సేకరించారు. వారితోబాటు నన్నూ కూర్చోబెట్టారు. ఆయొక్క కార్యక్రమాల వ్యవహార సరళి, చూసేటటువంటి అవకాశం కల్పించారు. అలాంటి మహా నాయకుడు ముఖ్యంగా మా జిల్లాకు సంబంధించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా ఆయనను సదా మా ప్రజలు గుర్తు పెట్టుకొంటారు. వారు మన మధ్య లేకపోవడం మాకు ఎంతో బాధాకరమైన విషయం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.వి. శేషారెడ్డి (సర్వేపల్లి):- అధ్యక్షా, సోదరుడు శ్రీనివాసులురెడ్డి మరణం ముఖ్యంగా మా నెల్లూరు జిల్లాకే కాకుండా ఆంధ్ర రాష్ట్రానికి కూడా తీరని లోటు.

శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి వాదనా పటిమ కరుకైన, మరుకైన పదజాలంతో, సునిశితమైన మేధాసంపత్తితో ఉత్తమ వాదనా పటిమతో ఆయన ఒక ప్రత్యేక శైలి సంతరించుకున్నాడు అని మనకందరకూ తెలుసు. మిత్రులు నెల్లూరు శైలి అన్నారు కానీ, శ్రీనివాసులురెడ్డిగారి శైలి ప్రత్యేకమైనటువంటిది. ప్రత్యేకమైన శైలిలో ఎప్పుడూ కూడా వంటరి పోరాటానికి అలవాటు పడిపోయిన వ్యక్తి ఆయన. ఆంధ్రా ఉద్యమంలో కానీ, శీనయ్య సేన ఉద్యమ నిర్వహణలో కానీ, ఆయన ఆంధ్ర దేశంలో పలు పట్టణాలలో పర్యటించి ఏ విధమైన ఉద్యమాలు లేపాడో; ఏవిధంగా వ్యతిరేకత సృష్టించాడో మీకు తెలుసు. అత్యంత ప్రతిభా సంపన్నుడు ఆయన. ప్రత్యేకంగా శ్రీ శ్రీనివాసులురెడ్డిని జ్ఞాపకం చేసుకోవలసి వచ్చి నప్పుడు శాసనసభ్యుడిగా ఒక్క ఆంధ్రప్రదేశ్ శాసనసభలోనే కాదు, మొత్తం ఇండియా చరిత్రలో కూడా 21 సంవత్సరాలు శాసనసభ్యుడిగా ఒక్క దినము కూడా సభకు హాజరు కాకుండా 8.15 ని.లకు సభలో కూర్చున్న వ్యక్తి అరుదని నేను మనవిచేస్తున్నాను. అదే విధంగా ప్రశ్నోత్తరాల సమయంలో కూడా తను వేసిన ప్రశ్నలకు తప్ప ఇతరుల ప్రశ్నలలో ఎప్పుడూ జోక్యం పెట్టుకొనే వాడు కాదు, లేచి మాట్లాడేవాడు కాదు. అదేవిధంగా అన్ని ప్రశ్నలు వేసిన వ్యక్తి కూడా భారతదేశంలో అరుదుగా ఉంటారు. ఆయన శాసనసభ్యత్వం గిన్నీస్ బుక్‌లో ఎక్కించవలసిన విషయం. 21 సంవత్సరాలు 8.15 ని.లకు వచ్చి సభలో కూర్చొని, నిర్దిష్ట భావాలు కల వ్యక్తి అంటే ఎంత నిష్ఠ కలిగిన పౌరుడో ఈ శాసనసభ చరిత్రకు గర్వ కారణంగా మనవిచేస్తున్నాను. ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాకు శ్రీ సుందర రామిరెడ్డి చెప్పినట్లు ఆయన తెలుగు గంగ విషయంలో చూపిన ప్రత్యేకత అనన్య సామాన్య మైన విషయం. అదే విధంగా ఆయన 10 సంవత్సరాలు సమితి అధ్యక్షుడిగా ఉండి, ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ పంచాయితీ అధ్యక్షుడిగా ఎన్నికైనాడు. కోటమ్మ తిరునాళ్ల పేరుతో ఆ రోజు-సమితి అధ్యక్షుడిగా రాష్ట్రంలో ఉంటూ అనేక మంది మంత్రులను, అదేవిధంగా ప్రత్యేకమైన సినిమా యాక్టర్లను పిలిపించి ప్రజా రంజకంగా ఆయన సమితి అధ్యక్షునిగా పరిపాలన చేశాడు. ఇరవై ఒక్క సంవత్సరాలు శాసనసభ్యుడిగా అందరికీ ఆదర్శమూర్తిగా నిలిచిన ఆ మహనీయుడ్ని ఎప్పుడూ మరచిపోలేమని మనవిచేస్తున్నాను. ఆ మహామనిషికి దేవుడు ఆత్మశాంతి కలుగజేయాలని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ప్రత్యేకంగా ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి శాసనసభ్యుల విషయంలో అనేక పర్యాయాలు ఆసుపత్రికి వెళ్లి కావలసిన వైద్య సదుపాయాలు దగ్గర ఉండి, ఎంత ఖరీదు అయినా ఒక్కన్ని రక్షించాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నందుకు శ్రీ విజయభాస్కరరెడ్డిగారికి మా శాసనసభాపక్షంగా కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి (కళ్యాణదుర్గం):— అధ్యక్షా, కీ.శే. శ్రీనివాసులురెడ్డిగారి మరణ వార్త రాత్రి మేము ఒక మ్యారేజీ ఫంక్షన్‌లో ఉండగా తెలిసింది. చాలా విచారం కలిగింది. అధ్యక్షా, 1972లో నేను శాసనసభ్యురాలిగా అయినప్పుడు ప్రప్రథమంగా వారు కూడా ఇండిపెండెంట్‌గా గెల్చి రావడం జరిగింది. వారు శాసనసభలోకి నేను రాగానే వారు నా దగ్గరకు వచ్చి అమ్మా మీరు శాంతప్పగారి కోడలట చాలా సంతోషం అని మొదటిసారిగా

బాగా ఉత్సాహపరచిన వ్యక్తి· అదే కాకుండా అధ్యక్షా, 1973లో ఆంధ్రా యాజిటేషన్ తరువాత శ్రీ వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా, నేను మంత్రి కావడం జరిగింది· వెంటనే వారు వారి నియోజకవర్గానికి నన్ను తీసుకువెళ్లి 20 గ్రామాలు ఒక్క రోజులోనే తిప్పించారు· ఎక్కడకు వెళ్లినా వారు సమితి అధ్యక్షులుగా చేసిన సేవ మహిళలు, పురుషులు ప్రశంసించారు అప్పర్ ప్రయిమరీ స్కూల్స్, 6 అప్పర్ ప్రయిమరీ స్కూల్స్ ప్రకారం లక్ష, లక్షన్నర రూపాయల విరాళాలు ఇవ్వడం జరిగింది· ఆ విధమైన ఆప్యాయత సంపాదించుకున్న వ్యక్తి ఆయన· ఏ విషయం మాట్లాడినా క్షుణ్ణంగా, ధైర్యంగా వాస్తవాన్ని వెలిబుచ్చే శక్తి ఉన్న వ్యక్తి, మంచి వక్త· వారు మంత్రిగా ఉన్నప్పుడు మహిళలు వెళితే నేను అక్కడే ఉండగా చూసాను· వారు ఎం·ఎల్ ఏ·లను ప్రక్కకు పెట్టి, ఆడపడుచులకు అవకాశం ఇచ్చి వారి సమస్యలను పరిష్కారం చేసిన వ్యక్తి· మంచి పార్లమెంటేరియన్· శాసనసభలో వారు మాట్లాడే ప్రతి మాటకు ఎంత తూకం ఉందో మీ అందరకు తెలుసు· ప్రశ్నల వర్షం కురిపిస్తే, అందరూ నవ్వుతున్నా వారికి నవ్వు రావడం లేదు· నేను ఒకరోజు అడిగాను అందరూ నవ్వుతుంటూ మీరు నవ్వరేం అని, నవ్వకుండా ప్రశ్నలు వేస్తూ ఉంటాను అది నాకు స్వతహాగా వచ్చిన స్వభావం అనే విషయం అని మనవిచేసారు· వారు నిజంగా శాసనసభలో ఉన్నప్పుడు కానీ, బయట ఉన్నప్పుడు కానీ ఏదైనా ఒక సమస్య గురించి చర్చించేటప్పుడు ఆమూలాగ్రంగా చర్చించి ధైర్యాన్ని ఇచ్చే వ్యక్తి· అదే కాదు, నేను రాజీనామా చేసిన తరువాత మరుసటి రోజు నాకు ఫోన్ చేశారు· ఎంత ధైర్యంగా రాజీనామా చేశారు· అమ్మా ఎందుకు రాజీనామా చేశారని అడిగారు అంటే నాకు ఈ పరిపాలన పద్ధతులు నచ్చలేదు, ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చలేకపోయాను, అందుకు రాజీనామా ఇచ్చాను· ఈ సందర్భంగా మా ఇంటికి వచ్చి నన్ను కంగ్రాట్యులేట్ చేశారు· అటువంటి ఉన్నతమైన భావాలు కల వ్యక్తి రాజకీయ చతురత ఉన్న వ్యక్తి రాజకీయాల్లో దేశ సౌభాగ్యం, రాష్ట్ర సౌభాగ్యం వెల్లివిరియజేయాలని కృషి సలిపిన వ్యక్తి· అందరికీ ఆకర్షణీయంగా, అందరి యొక్క మనోభావాలు తీర్చినటువంటి వ్యక్తి ఈనాడు మనలో లేరు అంటే నిజంగా మన శాసనసభకే కాదు, మా పార్టీకే కాదు, మొత్తం రాష్ట్రానికి తీరని లోటు అని చెపుతున్నాను· అటువంటి మహనీయుడు ఈరోజు మన మధ్యన లేడు· మొన్న ఆసుపత్రికి వెళ్లినప్పుడు ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి మందులు ఎంత ఖర్చు అయినా సరే ఇవ్వమని చెప్పారని డా· వి·ఎన్· దాస్‌గారు చెప్పారు· 50 శాతం కోలుకోవడానికి అవకాశం ఉందని కూడా చెప్పారు· నేను ఎంతో సంతోషించాను· కానీ భగవంతుడు ఈ విధంగా చేస్తాడని ఊహించలేదు· వారు లేని లోటు చాలా తీవ్రమయినది· వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుతూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, మా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నకిరెకల్):– అధ్యక్షా, ఎప్పుడు పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదు అనేది అందరకూ తెలిసిన విషయమే, కానీ తాను ఉన్న కాలంలో తన అస్తిత్వం ఉన్నకాలంలో కేవలం తన భార్యాబిడ్డలను కాకుండా తనకు ఉన్న జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని

ఎంత వరకు పంచగల్గుతున్నాము, అందరికీ ఉపయోగపడేవిధంగా చేయగల్గుతున్నాము అనేది ఒక ప్రత్యేకతత్వం అనేది ప్రజల దృష్టిలో నిలుస్తుంది. లోకం దృష్టిలో నిలుస్తుంది అన్నది వాస్తవం. ఎందుకంటే ఎంతో మంది పుడుతున్నారు, గిట్టుతున్నారు. వారి దృష్టికి రాకుండా జరుగుతోంది. అందుకని అది వాస్తవంగా ప్రజల హృదయాలను చూరగొనలేక పోతున్నారు, విస్తృతంగా జనంలోకి వెళుతున్న విషయం మనం గుర్తించాల్సి ఉంది.

౧౦-౦౦ కొందరు కేవలం అధికారం అంటే భయపడి అణిగిమణిగి వుండే లక్షణం గలిగి వుండే వార్మైతే, శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు ఘర్షణ పడుతూనే దానిని నిలుపుకోవడం జరుపుతున్నా రనిపిస్తుంది. ఎందుకంటే చాలా కాలంగా శాసనసభ్యులుగా ఆయనతో కలిసి వుండడం వల్ల నాకు అలా అనిపించింది. ఆయన 1972లో ఎన్నిక అయినారు. ఆయన మొత్తం రాష్ట్రానికే కాదు ఒక మంచి పార్లమెంటేరియన్ అని ప్రజల దృష్టికి వచ్చారు. ప్రశ్నించడం, మాట్లాడడంలో ఆయన తీరు, ఆయన ప్రజా దృష్టిని ఆకర్షించుకుంది. ఆ తరువాత ఆయన మంత్రిగా, శాసనసభా సభ్యుడిగా, ప్రతిపక్ష సభ్యుడిగాగానీ ఆయన బాణీ ఆయనదే. ఈ విషయం మీకు చెప్పవలసిన అవసరం లేదు. ఎందుకంటే అది మీ అందరికీ తెలుసు. ఏదైనా ఆయన చేయదలచుకుంటే, ఆయన తను చేయదలచుకున్నవిధంగా చేసి, మన అందరి హృదయాలనూ, రాష్ట్ర ప్రజల హృదయాలను చూరగొన్న ఒక ప్రముఖ పార్లమెంటేరియన్. ఈవేళ ఆయన మరణం అందరినీ విచారంలో ముంచెత్తుతున్నది. వాస్తవంలో ఆయన నుండి మనం స్ఫూర్తిని తీసుకోవడం ప్రధానమైంది. పార్టీ తరఫున వీరితో విభేదాలు వున్నా, వారు ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించేవారు. ఓసారి మంత్రిగా వున్నప్పుడు ఆయన ఎవరినీ తరచుగా కలిసే అలవాటు లేని నన్ను చూసి, "ఏంటయ్యా, ఎప్పుడూ రావేంది"? అన్నారు. ఆయన అందరితో కలుపుగోలుగా మాట్లాడే తత్వం గలవారు. వ్యక్తిని ఆకర్షించే పద్ధతి వారిది. వారి అనుభవాలను చూస్తూ వుంటే వారు చిరస్మరణీయులనీ, అలాంటివారు పోవడం బహు బాధాకరం అనీ, వారి మరణానికి చింతిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. ప్రకాశరావు (గూడూరు):– అధ్యక్షా, పెద్దలు శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి మరణం చాలా విచారకరం. నిన్న సాయంత్రం వారి గృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పుష్పగుచ్ఛాన్ని అలంకరించి, శ్రద్ధాంజలి ఘటించాను. వారి సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం యిచ్చేవారు. పెద్దలు శ్రీ శ్రీనివాసులు రెడ్డి మరణం అన్నది ఈ రాష్ట్రానికే కాదు, ప్రత్యేకించి మా నెల్లూరు జిల్లాకు తీరని లోటు. వారు ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభలోగానీ, వేదికల మీద గానీ అత్యంత ప్రాధాన్యం యిచ్చి పరిష్కరించేవారు. వారి స్ఫూర్తిని తు.చ. తప్పకుండా పాటించడం అన్న ఒక ధ్యేయాన్ని పెట్టుకోవడం మంచిదని నేను భావిస్తున్నాను. వారి మరణం చాలా విచార కరం. వారు నా నియోజకవర్గం కాబట్టి వారి గురించి ఏమి చెప్పాలో, ఎలా చెప్పాలో... నాకు చాలా బాధగా వుంది. వారి ఆత్మశాంతికి భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప

తీర్మానాన్ని బలపరుస్తూ నాకు ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం):— అధ్యక్షా, పార్లమెంటేరియన్‌గా, మహావక్తగా, మహామనిషిగా, మానవతావాదిగా, మంచివాడుగా, అట్టడుగు సంఘాల వారి సేవా కార్య కర్తగా, శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు ఆంధ్రదేశం నలుచెరగులా సుపరిచితుడు. అందరిచేత గుర్తించబడి, ప్రస్తుతించబడ్డారు. ఈనాడు ఆయన మరణం, అదీ అకాల మరణం కేవలం ఒక పార్టీకి, లేకపోతే శాసనసభకూ, లేకపోతే ఒక సభకూ, సమకాలీన రాజకీయరంగానికే నష్టం కాదు. ఆంధ్రదేశంలో వున్న కోట్లాది పేద ప్రజలకూ, బడుగు వర్గాలకూ తీరని నష్టమని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే ఆయన మంత్రిగా పరిపాలన చూస్తే, ఆయనకాయనే సాటిగా, కొత్తపుంతలు తొక్కారు. ఆయన అట్టడుగు వర్గాల ప్రజల దగ్గరకు పోయి వారినుండీ, కాగితాలూ, రిప్రజెంటేషన్స్, అర్జీలు తెచ్చినా వాటి పరిష్కారం కోసం నిర్విరామంగా కృషిచేసేవారు. ఆయన ప్రజా సదస్సులు నిర్వహిస్తే, సంపూర్ణంగా, సామరస్య పూర్వకంగా మాట్లాడి, అక్కడ వుద్యోగుల నుండి అర్జీలు స్వీకరించి అందరికీ ఆమోదయోగ్యంగా సమస్యలను పరిష్కరించడంలో ఆయనకు ఆయనే సాటి. 1970లో శ్రీనివాసులురెడ్డి ఇండిపెండెంటు సభ్యుడుగా నెగ్గినప్పుడు, నాకు గుర్తులేదు. ఏదో ఓ సందర్భంలో ఒక పత్రికలో యింటర్వ్యూ యిస్తూ ఆయన అన్నారు. ఈనాడు ఈ సమకాలీన సమాజానికి కావలసింది, పెద్ద పెద్ద నాయకులు కాదు, సామాన్య ప్రజల బాగోగులను గమనించి, వారి సాధకబాధకాలను తీర్చే వారు. అవగాహన చేసుకున్న రాజకీయనాయకులు అవసరం. ప్రభుత్వపరంగా సమస్యల పరిష్కారం చేయడానికి ఈనాడు దేశానికి మంచి నాయకుడవసరమని ఆయన నొక్కి వక్కాణించారు. అందుకు ఆయన కట్టుబడి వున్నారు. ఆదర్శప్రాయంగా జీవించారు. ఆయన సమకాలికునిగా నేను చాలా గర్విస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబానికీ సంతాపం తెలియ జేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:— పెద్దలు శ్రీ శ్రీనివాసులురెడ్డి మరణానికి నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. వారు జీవించి వుండగా వారితోపాటు వారు మంత్రిగా వున్నప్పుడూ, శాసనసభ్యుడుగా వున్నప్పుడూ, ఎన్నో అనుభూతులూ, అనుభవాలూ పొందాను. అనుభవం అపారంగా సేకరించాము. వారు ప్రజల మనిషి. ఓటమి ఎరుగని రాజకీయనాయకుడు. వారు ఏ పార్టీలో వున్నా, ఎక్కడ వున్నా ప్రజల మనిషే. అందుకే ఆయన రాజకీయంగా వచ్చినప్పటి నుంచి ఓటమి ఎరుగరన్న వాస్తవం సభ్యులందరికీ తెలిసిందే. అలాగే పరిపాలనా దక్షత కలవారు. ప్రజల మనిషి. అపారంగా అనుభవం కల పార్లమెంటేరియనేగాక యువకులకు స్ఫూర్తిని కలిగించి, ప్రజలకు చైతన్యం కలుగజేసి, రాజకీయాలలో ఎప్పటి కప్పుడు అసెంబ్లీలో ప్రజా సమస్యలను లేవనెత్తిన సంఘటనలు ఎన్నో వున్నాయి. ఈనాడు ఆయన లేనటువంటి లోటు అపారం. ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆంధ్ర రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని మనం శాసనసభ్యులుగా మనం నిలిస్తే

బాగుంటుందని చెప్తూ, ఈ సందర్భంగా మరోసారి ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ, వారితో నా సాంగత్యాన్ని, వారి మంత్రిత్వాన్ని గుర్తుచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):— అధ్యక్షా, శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు మన మధ్య లేకపోవడం విచారకరమైన విషయం. నిన్న సాయంత్రం నిజామ్స్ ఇన్స్టిట్యూట్కి నేనూ, జానారెడ్డి కలసి వెళ్ళాము. వారు వెళ్ళిపోయారని చెప్పారు. నేను మొన్న మెరుగవు తున్న వార్త విన్నాను. అలాగే వారు ఇంటికి వెళ్ళిపోయారనుకున్నాను. శ్రీనివాసులురెడ్డి గారితో 2 దశాబ్దాలుగా పరిచయం నాకు. 1972లో ఇండిపెండెంటు సభ్యుడుగా తెలుసును, తరువాత ఒక న్యాయవాదిగా వారిని అభినందించాను. అప్పుడు మా హుజూరాబాద్ సమితి అధ్యక్షుడుగా వున్నారు. ప్రభుత్వ పద్ధతులను అసెంబ్లీలో ఆయన తూర్పారాపట్టి, కొన్ని రోజులు, కొన్ని వారాలు దాని పరిష్కారానికి కృషి చేసేవారు. ఆయన కొన్ని విషయాలలో కాంట్రవర్షియల్ అయినప్పటికీ ఆయన తన సిద్ధాంతాలను ఎప్పుడూ కూడా అమలు చేయ డంలో వెనుకాడలేదు. 1978లో కాంగ్రెసు శాసనసభ్యుడుగా వున్నారు. కాంగ్రెస్ ఐ స్థాపించిన తరువాత అందులో వుండి, తరువాత ఆయన 1983లో తెలుగుదేశం పార్టీలో చేరారు. అదీ కాంగ్రెసుపార్టీ శాసనసభ్యత్వానికి రాజీనామా యిచ్చిన తరువాతే తెలుగుదేశం పార్టీలో చేరారు. అది అందరికీ తెలిసినదే. ఆయన స్థానిక సంస్థలలో అంటే ఈ ప్రజా స్వామ్యానికి పట్టుగొమ్మలైన పంచాయితీ సమితిలో మంచి పరిపాలన సాగించారు. కొందరు తాము నిర్వహిస్తున్న బాధ్యతలు గుర్తించుకొని ఈవేళ వుంది. కొంతమంది పెద్దలు తమ తమ ప్రాంతాలకు పరిమితమైన ఈ రోజులలో రాజకీయ పరిస్థితులు, అందులో వున్న సమస్యలు కూడా అర్థం చేసుకుని శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రవర్తించేవారు. అందులో ఆశ్చర్యం ఏమీ లేదు. మంత్రులలో కూడా చాలా మందికి హుజూరాబాద్, దూరపు నియోజక వర్గం అన్నది లేకుండా ఆయన ఎలా ప్రజాభిమానాన్ని చూరగొన్నారన్నది మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆయన నిర్వహించిన వ్యాక్రమాలూ, శాఖలూ, చేపట్టిన కార్యక్రమాలు సమగ్రంగా అన్నిటినీ అర్థం చేసుకున్న వ్యక్తిగా ప్రశంసనీయుడు. ఈయన దేశీయంగా చెప్పిన మాటలు, శాసనసభలో వున్నప్పుడూ, సమితి అధ్యక్షులుగా, పంచాయితీరాజ్ మంత్రిగా సదస్సుల నిర్వహణ, సబ్ కమిటీ ఏర్పాటు, జనరల్ డిస్కషన్స్ ఏర్పాటు చేసి రిపోర్టు తయారు చేయగా, కరీంనగర్లో రెవిన్యూ జిల్లా పరిషత్, అక్కౌంట్స్ ఆఫీసరును ప్రశ్నించినపుడు 31 మార్చి నాటి క్లోసింగ్ బాలెన్స్ ఎంతని ప్రశ్నించారు. అందుకు అధికారి జవాబు చెప్పలేక పోవడంతో, పోనీ ఈ రోజు అంటే, 1, ఏప్రిల్ ఓపెనింగు బ్యాలెన్స్ ఎంతని ప్రశ్నించారు. అసలా అధికారికి క్లోసింగు బ్యాలెన్సు, ఓపెనింగు బ్యాలెన్సు ఒకటేనని గమనించలేకపోయారు. అలాంటి సంఘటనలెన్నో వున్నాయి. యిది ఆయన వాక్చాతుర్యం. అలాంటి వ్యక్తిని మనం మరచిపోలేము.

:20 వారి ఆత్మకు శాంతి కలగాలని అందరము కోరుతున్నాము. నేను ఏదో లాంఛన ప్రాయంగా కోరడం లేదు. సానుభూతి తీర్మానంపై మాట్లాడడానికి మాకు కావలసిన

సమయం యివ్వండి. ఈనాడు శాసనసభ్యులుగా రాష్ట్రానికి సంబంధించిన సమస్యల పరిశీలన, తమ తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యల పరిశీలన, వీటికి సంబంధించి ఆఫీసర్స్ రిటెన్‌గా యిస్తున్న ఆన్సర్స్‌ను ఎంతమంది చదువుతున్నారో కూడా నాకు తెలియదు. శ్రీనివాసులురెడ్డిగారు కేవలం నెల్లూరు జిల్లాకే కాదు అందరికీ ఆదర్శప్రాయులైనటువంటి వ్యక్తి. ఆయన ప్రతిదీ క్షుణ్ణంగా తెలుసుకునేవారు. గౌరవ మంత్రివర్యులు తమ తమ శాఖలకు సంబంధించిన విషయాలను శ్రీనివాసులురెడ్డిగారి దగ్గర తెలుసుకొని, అర్థం చేసుకొనేవారు. ఆయన తమ నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కాకుండా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి. సి. నారాయణరెడ్డిగారు తమ కవిత్వంలో "పుట్టిన రోజున పండుగే అందరికీ, పుట్టింది ఎందుకో తెలిసింది ఎందరికి" అంటూ వ్రాశారు. తాము పుట్టింది ఎందుకో తెలిసిన కొద్దిమంది వ్యక్తుల్లో శ్రీనివాసులురెడ్డిగారు ఒకరు. ఆయన పార్టీని మార్చినప్పటికీ ప్రజలు ఆదరించారు. ఎప్పుడూ ఓటమి ఎరుగని వ్యక్తి ఆయన. 1972 నుండి 1978 దాకా ప్రతిపక్షంలో వున్నా, అధికారంలోవున్నా కూడా తన పార్టీలోని నాయకత్వాన్ని ఎదిరించిన వ్యక్తి ఆయన. సద్విమర్శలను కూడా సహించలేనటువంటి వాతావరణం నెలకొన్న వ్యవస్థ వున్న ఈ రోజుల్లో, మనని మనం ఆత్మ విమర్శ చేసుకుంటే చాలా సత్యాలు బయటపడతాయి. సద్విమర్శ చేస్తే తప్పుగా భావించకూడదు అనుకున్ననాడే, మనం ఆత్మ విమర్శ చేసుకున్న నాడే వారి ఆత్మకు శాంతి కలుగుతుందని భావిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలను సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان :— جناب اسپیکر صاحب این سرینواسلو ریڈی صاحب کے انتقال کی خبر سن کر بڑا دکھ ہوا۔ ۱۹۷۸ء سے اس اسمبلی میں میرے ساتھ تھے۔ اس وقت سے میں مشاہدہ کر رہا ہوں۔ کل کی بات ہے کہ مسٹر باپی راجو صاحب نے منسٹری اور اسمبلی کی رکنیت سے مستعفی ہوتے وقت انھوں نے کہا کہ انسان جب تک زندہ رہتا ہے بحیثیت ایم ایل اے اسکی کوئی قدر نہیں ہوتی۔ سرینواسلو ریڈی صاحب ایک اچھے شخصیت کے حامل تھے۔ وہ کبھی بھی اقتدار کے لئے نہیں بھاگا بلکہ وہ سماج میں انقلاب کے لئے ہمیشہ کوشش کرتے رہے۔ اقتدار کی قدر کبھی بھی سیاست میں نہیں رہی۔ ۱۹۷۸ء میں سرینواسلو ریڈی کو مشاہدہ کرتا رہا۔ چاہے وہ اقتدار میں رہے یا نہ رہے وہ ایک اچھی شخصیت کے حامل تھے۔ انھوں نے مائنارٹیز اور مسلمانوں کے تعلق سے ان کا ذہن بہت اچھا تھا۔ ان کے انتقال پر ان کے افراد خاندان کے غم میں میں اور میری پارٹی برابر کے شریک ہیں۔

---

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, శ్రీనివాసులురెడ్డిగారు 1983 నుండి నాతోబాటుగా శాసనసభ్యులుగా వున్నారు. రెండు సంవత్సరాల కాలం ప్రక్క ప్రక్క ఇండ్లలో వున్నాము. ఎంతో సౌమ్యుడుగా, ఆడవారిని గౌరవించే వ్యక్తిగా నేను వారిని చూశాను. పదవిలో వున్నా, ప్రజా ప్రతినిధులుగా వున్నా, పెద్ద పెద్ద పదవులను అలంకరించినప్పటికీ ఆడవారిని కించపరచే దురదృష్టకరమైనటువంటి పరిస్థితుల్లో అయన ఎంతో గౌరవంగా "అమ్మా" అంటూ పిలిచి, చక్కగా మాట్లాడి నాకు సలహాలు యిచ్చే వారు. ఒకరోజు ఆయనకు నా మీద కోపం వచ్చింది. ఎవరు ఏదైనా ఒకటి అంటే నాలుగు అనే స్వభావం వున్న నేను "ఏమిటి ఇలా ప్రవర్తిస్తున్నావు" అంటూ ఆయన కొంచెం పరుషంగా మాట్లాడినప్పటికీ ఆయనకు ఎందురు తిరగకుండా వున్నాను. "మీరు అలా అనుకుంటే నేను చేసేది ఏమీ లేదు" అంటూ సౌమ్యంగా మాట్లాడాను. ఎవరైనా మందలించి నప్పటికీ సౌమ్యంగా వుండే వ్యక్తి ఆయన. ఆయన అంటే నాకు చాలా గౌరవం అనే దానికి ఉదాహరణగా పై మాటలు చెప్పాను. ఆయనను గురించి చాలా మంది మాట్లాడారు. ఆయన పట్ల ఎంతమందికి గౌరవం వుందనేది చెబుతున్నాను. నిన్న ఆయన మరణ వార్త కొంచెం ఆలశ్యంగా తెలిసింది. తెలిసిన వెంటనే 5 గంటల ప్రాంతం నుంచి ఆయన డెడ్ బాడీని నెల్లూరుకు తీసుకుని వెళ్ళే వరకు నేను అక్కడే వున్నాను. టి.వి., రేడియోల ద్వారా తెలుసుకొని, ఒకరి నుండి మరొకరు సమాచారం తెలుసుకొని, మంత్రులు కానివ్వండి, సభ్యులు కానివ్వండి, ప్రతిపక్షాల వారు కానివ్వండి, అన్ని పార్టీల వారు హడావిడిగా పరిగెత్తుకు వస్తూ కనిపించడమే ఆయన పట్ల వారికి వున్న గౌరవానికి నిదర్శనం. ఒక సిట్టింగ్ ఎం.ఎల్.ఏ. మరణించినప్పుడు యింత మంది వ్యక్తులు మాట్లాడడం, యింకా చాలా మంది మాట్లాడాలనుకోవడం, వారిపట్ల గౌరవానికి నిదర్శనంగా నేను భావిస్తున్నాను. ఆయన శాసనసభా సమావేశాలకు రాకుండా వున్నది ఈసారి మాత్రమే. ఆయన గతంలో ఎప్పుడూ, ఒక్క పూట కూడా అసెంబ్లీకి హాజరు కాకుండా వుండలేదు. ఆయన ఆపరేషను చేయించుకొని, రబ్బర్ షీట్ చంకన పెట్టుకొని వచ్చి, హౌస్‌లో కూర్చుని వుంటే, కన్నీరు వచ్చేది. నేను సభాముఖంగా శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను ఒక విషయంలో ప్రార్థిస్తున్నాను. ఈనాడు ప్రజాప్రతినిధులుగా శాసనసభకు ఎన్నిక కాబడి కూడా, అసెంబ్లీలో కూర్చునే సహనం లేని పరిస్థితి వచ్చింది. కోరం లేకపోవడం అనేది చూస్తూ వుంటాము. రెండు గంటల సేపు అసెంబ్లీలో కూర్చోలేకపోవడం, సంవత్సరానికి నాలుగు సార్లు జరిగే అసెంబ్లీకి కొన్నిసార్లు రాకపోవడం అనేది మనం చూస్తూ వున్నాము. ఈ విషయంలో శ్రీనివాసులురెడ్డిగారిని స్ఫూర్తిగా తీసుకొని ఆయనను గురించి పత్రికల్లో చూసి, విన్న వారు ఈ శాసనసభకు విధిగా హాజరు కావాలని, అసెంబ్లీ ద్వారా తమ వానిని, తమ నియోజకవర్గ పరిధిని, అవసరాలను గురించి మాట్లాడడం కోసం కూర్చోవాలని, ఎన్నో విషయాలను శాసనసభ ద్వారా వారు తెలుసుకోవాలని, ఈ విషయంలో శ్రీనివాసులు రెడ్డిగారిని ఆదర్శంగా తీసుకోవాలని మరొకసారి మనవిచేస్తున్నాను. వారి జీవితాన్ని కొంత వరకు ఆదర్శంగా తీసుకుంటారని భావిస్తూ, ఏటికి ఎదురీదిన వ్యక్తిగా వారిని భావిస్తూ, వారికి నివాళులర్పిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- శ్రీనివాసులురెడ్డిగారిని గురించి మాట్లాడిన వారితో, వారి అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, శాసనసభ్యులందరు మాట్లాడినట్లే భావిస్తూ వున్నాను.

"ఆంధ్రప్రదేశ్ శాసనసభా సభ్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు".

ప్రముఖ పార్లమెంటేరియన్ శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 1933, ఏప్రిల్ 30వ తేదీన నెల్లూరు జిల్లాలోని కోట గ్రామములో వీరరాఘవరెడ్డి దంపతులకు జన్మించారు. బుచ్చిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలోను, నెల్లూరు వి.ఆర్. కళాశాలలోను, వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలోను విద్యాభ్యాసం చేశారు. వీరి భార్య పేరు శ్రీమతి శ్రీలక్ష్మమ్మ. వీరికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వృత్తిరీత్యా ఈయన కృషీవలుడు. సమాజంలోని బలహీన, దళిత వర్గాల సముద్ధరణ కోసం, వారి సంక్షేమం కోసం వీరు గణనీయమైన కృషి సలిపారు.

1962 నుండి 1972 వరకు వీరు కోట పంచాయతీ సమితికి ప్రెసిడెంటుగా వున్నారు. నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడుగా పని చేశారు. 1972 నుంచి శాసనసభకు జరిగిన అన్ని సాధారణ ఎన్నికలలోనూ గెలుపొందిన వీరు, అనారోగ్యం వలన ఈ సమావేశాలకు తప్ప, ఇంతవరకు జరిగిన అన్ని శాసనసభా సమావేశాలకు ఒక్క రోజు కూడా గైరు హాజరు కాకుండా చరిత్ర సృష్టించిన వ్యక్తి. శాసనసభ్యునిగా వీరు అనేక చర్చలలో పాల్గొని, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసేవారు.

వీరు శ్రీ అంజయ్యగారు, శ్రీ ఎన్.టి. రామారావు, శ్రీ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగార్ల నాయకత్వాలలోని మంత్రివర్గములలో వివిధ శాఖలకు మంత్రిగా అత్యంత సమర్థవంతంగా పని చేశారు.

కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న వీరు నిన్న సాయంత్రం మృతి చెందారు. వీరి మరణం మన రాష్ట్రానికి, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలపాటు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిముషాల పాటు మౌనం పాటించినది)

నేను సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

**(The House then adjourned at 10-26 a.m. to meet again at 8-30 a.m. on Thursday, the 25th February, 1993)**

-0-